www.samajikatelanganadaily.in

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ తెలుగు దినపత్రిక

Circulated to Hyderabad, Ranga Reddy, Karimnagar, Nalgonda, Adilabad, <
Mahbub Nagar, Khammam, Medak, Nizamabad

Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 120 | సోమవారం 29-09-2025 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-





డా.పాదిలా వెంకట్

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు కడుతున్నాం



## ఉచిత విద్య వైద్యం ఇవ్వాలి..






# ఆసియా కప్ విజేత భారత్

## ఛేదనలో తిలక్ వర్మ వీరోచిత ఇన్నింగ్స్

- పాకిస్తాన్ 146/10,భారత్ 150/5
- ఫైనల్లో పాకిస్తాన్‌పై ఘన విజయం
- రికార్డు 9వ ఆసియా టైటిల్ వశం

హైదరాబాద్,-

అభిషేక్ శర్మ (5) ఆరంభంలోనే అవుటయ్యాడు. శుభ్‌మన్ గిల్ (12) మళ్లీ నిరాశపరిచాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (1) చేతులెత్తేశాడు. ఛేదనలో 20/3తో పీకల్లోతు ఒత్తిడిలో భారత్. గెలుపు గమనాన్ని నిర్దేశించే పవర్‌ప్లేలో పాకిస్తాన్ పైచేయి. టైటిల్ చేజారిందా? అనే ఆందోళన మొదలైన క్షణాలు..

కఠిన పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన తెలుగు తేజం తిలక్ వర్మ (69 నాటౌట్) వీరోచిత ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. సంజు శాంసన్ (24), శివం దూబె (33) జతగా విలువైన భాగస్వామ్యాలు నిర్మించిన తిలక్..భారత్‌ను గెలుపు బాటలో నడిపించాడు. తిలక్ వర్మ క్లాస్, మాస్ మేళవింపుతో కూడిన ఇన్నింగ్స్‌కు నెమ్మదిగా ఒత్తిడిలో చిత్తయిన పాకిస్తాన్ ఆసియా కప్‌లో ముచ్చటగా మూడోసారి భారత్ చేతిలో భంగపాటుకు గురైంది. తిలక్ దిద్దిన విజయంతో భారత్ రికార్డు తొమ్మిదోసారి ఆసియా కప్ విజేతగా అవతరించింది.

2 లో



# గ్రూప్ -2 ఫలితాలు విడుదల

- 782 ఉద్యోగాలతో తుది జాబితా
- 18 రకాల ఉద్యోగాల భర్తీ
- దసరాలోపే నియామక పత్రాలు



హైదరాబాద్,

అభ్యర్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గ్రూప్-2 తుది ఫలితాలు విడుదలయ్యాయి. టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం ఆదివారం ఈ ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 783 పోస్టులకు 782 మంది అభ్యర్థులు ఉద్యోగాలను సాధించారు. మెడికల్ రిపోర్ట్ అందని కారణంగా ఒక పోస్టు భర్తీని విత్‌హెల్డ్‌లో ఉంచారు. గ్రూప్-2లో భాగంగా మొత్తం 18 రకాల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేశారు. పూర్తి వివరాల కోసం

-మిగతా 2 లో

# ఇక ఫ్యూచర్‌సిటీ నుంచే పాలన

## అవకాశం ఇస్తే ఫ్యూచర్ సిటీని న్యూయార్క్‌కు దీటుగా తీర్చిదిద్దుతా

- భాగ్యనగరం నుంచి బందర్‌పోర్ట్‌కు గ్రీన్‌ఫీల్డ్ రహదారి
- చెన్నై, బెంగళూరు నగరాలకు బుల్లెట్ రైళ్లు
- సింగరేణి కార్పొరేషన్ భవనాలకు పదెకరాలు కేటాయింపు
- 2026 డిసెంబర్‌లోగా పూర్తి చేయాలి
- భారత్ ఫ్యూచర్ సిటీ మీర్‌ఖాన్‌పేటలో ఎఫ్‌సీడీఏ భవనాలు, గ్రీన్‌ఫిల్డ్ రోడ్డు
- శంకుస్థాపనలో సీఎం రేవంత్‌రెడ్డి



రంగారెడ్డి

"రైతుల నుంచి అప్పనంగా భూములు లాక్కోం.. రైతులను ఒప్పించి, మెప్పించి ముందుకు వెళ్తాం. మీ తాతల ఆస్తులు గుంజుకునే ఆలోచన నాకు లేదు. భూమి విలువ ఏంటో, రైతు బాధలు ఏంటో అర్థం చేసుకునే వాడిని నేను. బాధితులకు పూర్తిగా న్యాయం చేసిన తర్వాతే భూములు తీసుకుం టాం' అని సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. డిసెంబర్‌లో యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభించుకోబో తున్నామని, ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి పనులను ఇక్కడి నుంచే సమీక్షించబోతున్నామని తెలిపారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట

-మిగతా 2 లో

# నేడే స్థానిక షెడ్యూల్?

- స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం!
- అన్ని ఏర్పాట్లుచేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం




హైదరాబాద్,

తెలంగాణలో స్థానిక సంస్థల సమరానికి రంగం సిద్ధమైంది. ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం కోరిన నేపథ్యంలో సోమవారం షెడ్యూల్ విడుదల చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) అన్ని ఏర్పాట్లు చేసుకుంది. ఇందుకనుగుణంగానే ఎన్నికల కమిషనర్ ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమావేశమై ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సిద్ధం చేసిన స్థానిక సంస్థల రిజర్వేషన్ల నివేదికలను ఆ శాఖ ఇప్పటికే ఎస్ఈసీకి అందజేసింది. అదే సమయంలో ఈ నెల 30లోపు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయాలని ఎస్ఈసీని తెలంగాణ ప్రభుత్వం కోరింది. అయితే 30న సద్దుల బతుకమ్మ

-మిగతా 2 లో

# పదేళ్లల్లో ఇవ్వని ఉద్యోగాలను ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చాం

- ఉనికి కోసమే కొందరి యాత్రలు: భట్టి



బోనకల్,

గత పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వకుండా ఇబ్బంది పెడితే, తాము అధికారంలోకి రాగానే గ్రూప్-1, 2 పరీక్షలను నిర్వహించి వేలాది మందికి ఇందిరమ్మ రాజ్యంలో ఉద్యోగాలిచ్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఒక్కో నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ దశల వారీగా అందరికీ ఇళ్లను ఇస్తున్నామన్నారు. ఆదివారం రాత్రి ఖమ్మం జిల్లా బోనకల్ మండలం జానకీపురం, నారాయణపురం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలను కుటుంబ సభ్యుల్లా భావిస్తూ అందరికీ సంక్షేమ పథకాలను వర్తింప

-మిగతా 2 లో

# 30న సద్దుల బతుకమ్మ

- తెలంగాణ సర్కార్ సర్క్యులర్ జారీ



హైదరాబాద్ -

రాష్ట్రంలో బతుకమ్మ పండుగ నిర్వహణపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఎంగిలి పూల బతుకమ్మ నుంచి లెక్క ప్రకారం తొమ్మిదో రోజు అనగా ఈ నెల 29 సోమవారం రోజున సద్దుల బతుకమ్మను నిర్వహించాలని కొందరు అర్చకులు చెబుతున్నారు. మరోవైపు 30న నిర్వహించాలని మరికొందరు సూచిస్తున్నారు. ఈ విషయంపై కొద్ది రోజులుగా అర్చకుల్లో నెలకొన్న ఈ సందిగ్దా న్ని

-మిగతా 2 లో

# మూసీ పునరుజ్జీవానికి సహకరించాలి

- మూసీ పునరుజ్జీవానికి సహకరించాలి
- మూసీని చుట్ట చుట్టి సూట్‌కేసులో పెట్టుకుంటానా?
- పేదలకు అన్యాయం జరిగే పని ఏది చేయను : సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ సిటీ/

మూసీ నది పునరుజ్జీవం కోసం నగరవాసులు సహకరించాలని, మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం కోల్పోతున్న వారందరికీ శాశ్వత నివాసం ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. "ఎవరినీ నష్టపోనివ్వం.. కష్టపెట్టం. ఇది ప్రజా ప్రభుత్వం.. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం.

-మిగతా 2 లో

# దసరాకు ముసురు.. 1న అల్పపీడనం



విశాఖపట్నం/అమరావతి,

దసరా పండుగ సమయంలో ఉత్తర కోస్తా ప్రాంతంలో ముసురు వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. ఈ నెల 30న ఉత్తర అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఆవరించనుంది. దీని ప్రభావంతో 1న అల్పపీడనం ఏర్పడనుంది. ఇది వాయవ్యంగా పయనించే క్రమంలో బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. 2న రాత్రి ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా మధ్య తీరం

-మిగతా 2 లో

# ఆస్టరాయిడ్‌పై అణు బాంబుతో దాడి!

- చంద్రుడిపైకి వేగంగా దూసుకొస్తున్న ఓ ఆస్టరాయిడ్
- చంద్రుడిని 2032లో ఢీకొట్టబోతున్నదని సైంటిస్టులు అంచన



2 లో

# ఆసియా కప్ విజేత భారత్

**- పాకిస్తాన్ 146/10, భారత్ 150/5**
**- ఫైనల్లో పాకిస్తాన్‌పై ఘన విజయం**
**- రికార్డు 9వ ఆసియా టైటిల్ వశం**




**దుబాయ్ -**
తెలుగు తేజం తిలక్ వర్మ (69 నాటౌట్, 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) చితక్కొట్టాడు. ఉత్కంఠభరిత టైటిల్ పోరులో మిస్టర్ కూల్ ఇన్నింగ్స్ ఆడిన తిలక్ వర్మ అజేయ అర్ధ సెంచరీతో భారత్‌కు అద్వితీయ విజయాన్ని అందించాడు. తిలక్ వర్మకుతోడు శివం దూబె (33, 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), సంజు శాంసన్ (24, 21 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో ఆదివారం దుబాయిలో జరిగిన ఆసియా కప్ ఫైనల్లో పాకిస్తాన్‌పై భారత్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 147 పరుగుల లక్ష్యాన్ని 19.4 ఓవర్లలోనే ఛేదించిన భారత్.. రికార్డు 9వ ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. తొలుత పాకిస్తాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకు కుప్పకూలింది. స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్ (4/30), అక్షర్ పటేల్ (2/26), వరుణ్ చక్రవర్తి (2/30), పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా (2/25) సమిష్టిగా రాణించారు. పాక్ ఓపెనర్లు ఫర్హాన్ (57, 38 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు), ఫకర్ జమాన్ (46, 35 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిసినా.. మిడిల్, లోయర్ ఆర్డర్ స్పిన్ మాయకు కుప్పకూలింది. ఆసియా కప్ ఫైనల్లో భారత్, పాకిస్తాన్ తొలిసారి తలపడగా.. టీమ్ ఇండియా అలవోక విజయం అందుకుంది.

**తిలక్ వర్మ షో**
147 పరుగుల ఛేదనలో భారత్ దారుణంగా తడబడింది. ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ (5) సహా శుభ్‌మన్ గిల్ (12), సూర్యకుమార్ యాదవ్ (1) తొలి నాలుగు ఓవర్లకే డగౌట్‌కు చేరారు. పాక్ పేసర్లు ఉత్సాహంలో విజృభిస్తున్న వేళ క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ (69 నాటౌట్) అసమాన ఇన్నింగ్స్ ఆడాడు. ఒత్తిడిలో ఎంతో సంయమనంతో ఆడిన తిలక్ ఆఖరు ఐదు ఓవర్లలో జూలు విదిల్చాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదిన తిలక్ 41 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. తొలుత సంజు శాంసన్ (24)తో కలిసి నాల్గో వికెట్‌కు 50 బంతుల్లో 57 పరుగులు జోడించాడు. శివం దూబె (33)తో కలిసి ఐదో వికెట్‌కు 40 బంతుల్లోనే 60 పరుగులు పిండుకున్నాడు. దూబె సైతం రెండేసి సిక్సర్లు, ఫోర్లతో మెరువగా.. పాక్ బౌలర్లు ఒత్తిడిలో కూరుకున్నారు. ఆఖర్లో దూబె అవుటైనా.. రింకు సింగ్ (4 నాటౌట్) విన్నింగ్ షాట్‌తో లాంఛనం ముగించాడు. పాక్ బౌలర్లలో ఫహీమ్ అష్రాఫ్ (3/29) మూడు వికెట్లు పడగొట్టాడు.

**స్పిన్ మాయాజాలం**
టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన పాకిస్తాన్‌కు ఓపెనర్లు ఫర్హాన్ (57), ఫకర్ జమాన్ (46) అదిరే ఆరంభం అందించారు. ఫర్మాన్ భారత బౌలర్లపై ఎదురుదాడి చేశాడు. మరో ఎండ్‌లో ఫకర్ జమాన్ చక్కటి సహకారం అందించాడు. ఫర్హాన్ దండెత్తటంతో స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ తొలి రెండు ఓవర్లలోనే 23 పరుగులు సమర్పించుకున్నాడు. ఫర్హాన్ ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 35 బంతుల్లో అర్ధ సెంచరీ బాదాడు. ఫర్హాన్ జోరుతో పాకిస్తాన్ భారీ స్కోరు దిశగా సాగింది. పవర్‌ప్లేలో వికెట్ పడలేదు, దీంతో భారత బౌలర్లు ఒత్తిడిలో పడ్డారు. ఇన్నింగ్స్ పదో ఓవర్లో వరుణ్ చక్రవర్తి మాయకు ఫర్హాన్ నిష్క్రమించాడు. దీంతో భారత్ కాస్త తేరుకుంది.

**మాయ చేశారు**
పాకిస్తాన్ ఓ దశలో 113/1తో పటిష్ఠంగా నిలిచింది. 200 పరుగులపై కన్నేసిన పాక్‌ను బౌలర్లు సమిష్టిగా కొట్టారు. దీంతో పాక్ చివరి 9 వికెట్లను 33 పరుగులకే కోల్పోయింది. తొలుత తడబడిన కుల్‌దీప్.. తన ఆఖరు ఓవర్లో ఏకంగా మూడు వికెట్లు పడగొట్టాడు. వరుణ్ ఓవర్లో భారీ సిక్సర్ బాదిన ఫకర్ జమాన్.. తర్వాతి బంతికి వికెట్ కోల్పోయాడు. ఇక్కడ్నుంచి నిలకడగా వికెట్లు పడగొట్టిన భారత్.. మ్యాచ్‌ను చేతుల్లోకి తీసుకుంది. టాప్-3 బ్యాటర్లు ఫర్హాన్, ఫకర్, ఆయుబ్ (14) మినహా ఆ జట్టులో మరో బ్యాటర్ రాణించలేదు. హరీశ్ (0), సల్మాన్ (8), హుస్సేన్ (1), నవాజ్ (6), షహీన్ షా (0), ఫహీమ్ (0), రవూఫ్ (6)లు తేలిపోయారు. 19.1 ఓవర్లలో 146 పరుగులకు పాకిస్తాన్ కథ ముగిసింది. భారత బౌలర్లలో బుమ్రా (2/25), వరుణ్ (2/30), అక్షర్ (2/26), కుల్‌దీప్ (4/30) రాణించారు.

# భూములు గుంజుకోం.. రైతులను మెప్పిస్తాం

(మొదటి తరువాయి)



వేదికగా ఎఫ్‌సీడీఏ భవనం సహా రావిర్యాల నుంచి ఆమనగల్ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్లకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. 'ఇక సచివాలయంలో కాకుండా 'ఫ్యూచర్‌సిటీ ఆఫీసులో కూర్చొంటా.. నెలకు మూడు సార్లు ఇక్కడే ఉంటా' అని సీఎం తెలిపారు. పెట్టుబడిదారులనే కాదు.. మొత్తం ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తానని, ఏ అభివృద్ధి కార్యక్రమమైనా ఇకపై ఇక్కడి నుంచే చేపడుతానని చెప్పారు.
తనతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి కూడా నెలకు నాలుగు సార్లు ఇక్కడికి వచ్చి తన కార్యకలాపాలను కొనసాగిస్తారన్నారు. సింగరే ణి సంస్థ కోసం 10 ఎకరాలు కేటాయించి, 2026 డిసెంబర్‌లోగా ఆఫీసును ప్రారంభించాల్సిం దిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయ దశమి మనకు విజయాలను చేకూరుస్తోందన్నారు. వాతావరణ శాఖ చెప్పినట్టు నాలుగైదు రోజుల నుంచి విపరీతమైన వర్షాల వల్ల ఎవరూ బయటికి వెళ్లలేదని, కానీ మంచి సంకల్పంతో చేపట్టిన 'నవ్య.. భవ్య.. భారత్ ఫ్యూచర్‌సిటీ' శంకుస్థాపన కోసం ఈ రోజు వర్షం సహకరించిందన్నారు. ఇక్కడ రేవంత్‌రెడ్డికి భూములున్నాయని ఆయన కోసమే నగరం కడుతున్నారంటూ చాలా మంది కుట్రలు, కుతంత్రాలు చేస్తూ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. భూములుంటే భూమి మీదే ఉంటుందని, రహస్యంగా దాచుకోవడానికి నా దగ్గరేమీ లేదని, దానికి రికార్డులు ఉంటాయని, తన గురించో.. తన సహచర మంత్రుల గురించో ఆలోచన చేయడం లేదని, తామంతా రేపటి తరాల కోసమే ఆలోచన చేస్తున్నామని సీఎం ఉద్ఘాటించారు. 436 ఏండ్ల క్రితం కులీకుతుబ్ షాహీ హైదరాబాద్ నగరానికి పునాదులు వేసినప్పుడు చెరువులు, నదుల్లో ఏ విధంగా చేపల సముహం ఉండేదో.. అదే విధంగా హైదరాబాద్ విరజిల్లాలని ఆకాంక్షించారు. అలాగే, నిజాం నవాబ్ 226 ఏండ్ల క్రితం సికింద్రాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ఆనాడు చంద్రబాబు, వైఎస్సార్ తమకెందుకు అనుకుని ఉంటే.. హైటెక్‌సిటీ, ఔటర్‌రింగ్‌రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్టు వచ్చేవి కాదన్నారు. ఆనాటి నాయకుల ఆలోచన వల్లనే ఫార్మా, ఐటీ రంగంలో ప్రపంచంతో పోటీపడుతున్నామని తెలిపారు. న్యూయార్క్, జపాన్, సింగపూర్, దుబాయ్ తరహాలో ఫ్యూచర్‌సిటీ గురించి గొప్పగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతామన్నారు. తమకు పదేండ్లు అవకాశం ఇస్తే.. న్యూయార్క్‌లో ఉన్నవాళ్లు కూడా ఫ్యూచర్ సిటీ గురించి గొప్పగా చెప్పుకునేలా అభివృద్ధి చేస్తామని స్పష్టంచేశారు. అలాగే, ఫ్యూచర్‌సిటీ నుంచి శ్రీశైలం వరకు 100 మీటర్ల రోడ్డు వేస్తున్నామని అన్నారు. ఇటు ఫ్యూచర్‌సిటీ నుంచి అటు బెంగళూరు వరకు రోడ్డు సహా బుల్లెట్ ట్రైన్ మంజూరు చేయించుకున్నామని తెలిపారు. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, ఈ కొరతను తీర్చేందుకు మచిలీపట్నం వరకు రోడ్డు వేస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్‌కు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. ఫ్యూచర్‌సిటీలో ఓవర్‌హెడ్ విద్యుత్ లైన్లు కూడా తొలగించి, యూజీ కేబుల్స్ వేయబోతున్నట్టు చెప్పారు

# మూసీ పునరుజ్జీవానికి సహకరించాలి

(మొదటి తరువాయి)

పేదలకు అండగా నిలబడుతుంది" అని హామీ ఇచ్చారు. నగరంలోని అంబర్‌పేటలో హైడ్రా పునరుద్ధరించిన 'బతుకమ్మ కుంట'ను ఆదివారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డి నగర ప్రజలకు అంకితం చేశారు. బతుకమ్మకుంటను ప్రారంభించడంతోపాటు పూజలు చేసి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఆడబిడ్డలను మన సంతోషంలో భాగస్వామ్యం చేస్తేనే దసరా, బతుకమ్మ పండుగలకు నిండుదనం ఉంటుందని, ఈ బతుకమ్మ కుంట ప్రారంభోత్సవంలో మహిళలను భాగస్వామ్యం చేయడం సంతోషం కలిగిస్తోందని అన్నారు. తాము హైడ్రాను ఏర్పాటు చేస్తే కొంత మందికి అర్థం కాలేదని, కొందరికి అర్థమై..క వారి కబ్జాలు భవిష్యత్తులో సాగవని బురద జల్లే ప్రయత్నం చేశారన్నారు. కొవిడ్ తర్వాత పర్యావరణంలో చాలా మార్పులు వచ్చాయని, గంట, రెండు గంటల్లోనే 40 సెంటీమీటర్ల వర్షం కురిసే పరిస్థితులు వాతావరణంలో వచ్చాయని అన్నారు. వాతావరణ కాలుష్యంతో వస్తున్న ఈ మార్పులతో.. ఎక్కడ చూసినా వర్షాలు, ఉపద్రవాలు ముంచు కొస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు నీటి ప్రవాహంతో కళకళలాడుతూ జీవధారగా ఉన్న మూసీనది.. ఇప్పుడు మురికి కూపంగా మారిందన్నారు. అందుకే నగరంలోని చెరువులను విడిపించడం, నాలాలను విస్తరించడం, మూసీ పునరుజ్జీవనం చేయడాన్ని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు. భారీ వర్షం కురిస్తే తట్టుకునే స్థితిలో నగరంలో మౌలిక సదుపాయాలు లేవని అన్నారు. భవిష్యత్తులో తట్టుకునే ఏర్పాట్లు చేసుకోవాలని, లేకపోతే జీవితాంతం సంపాదించుకున్నదంతా రాత్రికి రాత్రే నీళ్లలో మునిగిపోతాయని తెలిపారు. తాను చిన్నప్పటి నుంచి పేదరికాన్ని, పేదలను చూశానన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే వారి పట్ల తనకు ప్రేమ, అభిమానం ఉన్నాయని, వారిని ఇబ్బంది పెట్టి చేసేదేముందని అన్నారు. "మూసీని చుట్ట చుట్టి సూట్‌కేసులో పెట్టుకుంటానా? మా ఇంటికి తీసుకెళ్తానా? విదేశాలకు తీసుకెళ్లి దాచుకుంటానా? ఈ ప్రాంతంలో అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉంది.. అనర్థాలు తగ్గించాల్సిన పరిస్థితి ఉంది" అని రేవంత్ వ్యాఖ్యానించారు. అంబర్‌పేట నియోజకవర్గంలో ఐదు కిలోమీటర్ల మేర మూసీనది పరివాకవాక ప్రాంతం ఉందని, బఫర్‌జోన్‌లో ఇల్లు కట్టుకున్న పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించాలన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రతిపాదనను స్వాగతిస్తున్నాని సీఎం తెలిపారు. వెంటనే సర్వే చేసి అంచనా వేయలని మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్, మునిసిపల్ కమిషనర్‌కు ఆదేశాలిచ్చారు.

# గ్రూప్ -2 ఫలితాలు విడుదల

(మొదటి తరువాయి)

https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని, పరీక్షలు నిర్వహించిన 10 నెలల్లోనే ఫలితాలు వెల్లడించామని కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. విజేతలకు దసరాలోపే నియామకపత్రాలను అందజేయాలని సర్కారు వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే గ్రూప్-1 విజేతలకు నియామక పత్రాలను అందజేయగా, గ్రూప్ -2 విజేతలకు సైతం అక్టోబర్ 2న దసరాలోపే శాఖల వారీగా నియామక ప త్రాలిచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# నేడే స్థానిక షెడ్యూల్?

(మొదటి తరువాయి)

సందర్భంగా సెలవు ఉండటంతో.. ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేయాలని ఎస్‌ఈసీ నిర్ణయించినట్లు సమాచారం. ఎన్నికల నిర్వహణకుగాను ఇప్పటికే ఎక్సైజ్, పోలీస్, పంచాయతీరాజ్ శాఖల ద్వారా ఎస్‌ఈసీ నివేదికలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తర్వాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమాచారం. ఇందుకు అనుగుణంగానే షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రక్రియను వేగంగా ముగించాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో.. ఎస్‌ఈసీ కూడా ఇందుకనుగుణంగానే చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ మేరకు గతంలో మాదిరిగా మూడు దశల్లో లేదంటే రెండు దశల్లో ఎన్నికలు ముగిసేలా షెడ్యూల్ సిద్ధంచేయనున్నట్లు తెలుస్తోంది. అన్ని స్థాయిల్లో ఎన్నికలకు సంసిద్ధత ఉన్న కారణంగా.. రెండు, మూడు వారాల్లో ఎన్నికల ప్రక్రియ ముగిసే అవకాశం ఉందంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఓటరు జాబితాను సిద్ధం చేయడమే కాకుండా.. ఎన్నికల విధుల కోసం సిబ్బంది నియామకం, శిక్షణ వంటివి ఇప్పటికే పూర్తిచేశారు. అంతేకుండా పోలింగ్ స్టేషన్ల సంఖ్యకు అనుగుణంగా బ్యాలెట్ బాక్సులను, ఎన్నికల సామగ్రిని కూడా ఇప్పటికే సిద్ధం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సోమవారం జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తే.. రెండు, మూడు వారాల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసే అవకాశం ఉంటుందని.. ఎస్‌ఈసీ విభాగాలు తెలిపాయి. ఎక్కువ మంది ఓటింగ్‌లో పాల్గొనేలా ఎన్నికల తేదీలను ఖరారు చేయాలని ఎస్‌ఈసీ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# పదేళ్లల్లో ఇవ్వని ఉద్యోగాలను ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చాం

(మొదటి తరువాయి)

చేస్తున్నామన్నారు. రాజకీయ ఉనికి కోసమే కొందరు యాత్రలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని కార్యక్రమాలున్నా మధిర నియోజకవర్గంలో రోజువారీ అభివృద్ధి పనుల గురించి సమీక్షిస్తుంటానన్నారు. రాజకీయాలు పక్కనబెట్టి అభివృద్ధి విషయంలో ప్రతిపక్ష పార్టీలు కలిసి రావాలని కోరారు.

# 30న సద్దుల బతుకమ్మ

(మొదటి తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం తొలిగించింది. 30వ తేదీ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ నిర్వహించుకో వాలని అధికారిక ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, స్థానిక అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచనలు ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సర్క్యులర్ జారీ చేశారు.

# ఆస్టరాయిడ్‌పై అణు బాంబుతో దాడి!

**చంద్రుడిపైకి వేగంగా దూసుకొస్తున్న ఓ ఆస్టరాయిడ్**
**చంద్రుడిని 2032లో ఢీకొట్టబోతున్నదని సైంటిస్టులు అంచన**



**వాషింగ్టన్,**
చంద్రుడిపైకి వేగంగా దూసుకొస్తున్న ఓ ఆస్టరాయిడ్‌ను అణు బాంబు దాడితో తుత్తునియలు చేయాలని 'నాసా' భావిస్తున్నది. రోదసిలో 'వైఆర్4' అనే ఆస్టరాయిడ్ చంద్రుడిని 2032లో ఢీకొట్టబోతున్నదని సైంటిస్టులు అంచనావేస్తున్నారు. దీనిని అడ్డుకునేందుకు ఒక మెగాటన్ న్యూక్లియర్ బాంబ్‌ను ఆస్టరాయిడ్‌పై ప్రయోగించాలని నాసా సైంటిస్టులు చెబుతున్నారు. 60మీటర్ల వెడల్పున్న ఈ ఆస్టరాయిడ్ ఒకవేళ చంద్రుడిని ఢీకొడితే.. దీని శకలాలు రోదసిలోకి దూసుకొస్తాయి. ఇవి చంద్రుడు, భూమి చుట్టూ తిరుగుతున్న అనేక శాటిలైట్స్, అంతరిక్ష కేంద్రాలను తాకే ముప్పు పొంచివుంది. చిన్న చిన్న పరిమాణంలోనివి కొన్ని భూమిని కూడా తాకొచ్చు. న్యూక్లియర్ బాంబు కాకుండా మరో ఆప్షన్.. 'కైనటిక్ ఇంపాక్టర్'తో ఆస్టరాయిడ్ దిశను మార్చొచ్చు. అయితే ఇందులో చాలా రిస్క్ ఉందని, మన అంచనా తప్పి.. ఆస్టరాయిడ్ భూమి మీదకు దూసుకొచ్చే ప్రమాదం కూడా ఉంటుందని నిపుణులు హెచ్చరించారు. ఆస్టరాయిడ్ కచ్చితంగా చంద్రుడిని ఢీకొనే అవకాశముంటే.. అణు బాంబు దాడి ఒక్కటే మార్గమని సూచిస్తున్నారు.

# దసరాకు ముసురు.. 1న అల్పపీడనం

(మొదటి తరువాయి)

దాటుతుందని విశ్లేషించారు. 1న కోస్తాలో.. ప్రధానంగా ఉత్తరకోస్తాలో వర్షాలు పడతాయని, 2న వర్షాలు పెరుగుతాయని, కొన్నిచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. కాగా, సోమవారం ఉత్తరాంధ్ర, నంద్యాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

# గని ప్రమాదంలో మరణించిన కార్మికుల పిల్లలకు సూటబుల్ జాబు ఒప్పందం చేసుకున్న

**ఎఐటియుసి పై ఆరోపణలు చేసి, నిరూపణకు, బహిరంగ విచారణ కు రాకుండా తోక ముడిచిన రియాజ్ అహ్మద్.**

**సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్ లు.**




**28 సెప్టెంబర్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**

సింగరేణి లో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) 2025 సెప్టెంబర్ 25న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందంపై అవగాహన లేకుండా, బాధ్యతారాహిత్యంగా సోషల్ మీడియాలో అవాకులు చవాకులు పేలిన హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ ను బహిరంగ చర్చకు గోదావరిఖని ప్రెస్ క్లబ్ కు రావాలని చెప్పినప్పటికీ రాకుండా తోక ముడిచాడని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి రావు, మడ్డి ఎల్లా గౌడ్ లు మండి పడ్డారు. ఆదివారం ఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో 2009 నవంబర్ 20 న మరియు 2025 సెప్టెంబర్ 25 న జరిగిన ఒప్పంద పత్రాలను వారు తీసుకొని హాజరై మాట్లాడుతూ గని ప్రమాదంలో మరణించిన కార్మికుల వారసులకు సూటబుల్ జాబు విషయంలో గతంలో ఉన్న అర్హతలకు అదనంగా డిగ్రీ, పీజీ చేసిన వారికి కూడా వర్తింపజేయాలని 2025 సెప్టెంబర్ 25న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో ఎఐటియుసి ఒప్పందం చేసుకుంటే, దాన్ని వక్రీకరిస్తూ హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ ఎఐటియుసి పై బురద జల్లే విధంగా కార్మిక వర్గాన్ని తప్పుదోవ పట్టిస్తూ, సోషల్ మీడియాలో చేస్తున్న అసత్య ప్రచారాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కార్మిక సంక్షేమం కోసం, వారి హక్కుల పరిరక్షణ కోసం పాటుపడేది కేవలం ఎఐటియుసి మాత్రమేనని కార్మిక వర్గం గ్రహించాలని వారు పేర్కొన్నారు. హెచ్చెమ్మెస్లో నాడు పని చేసిన నీ తోటి సహచరులైన మేరుగు రాజయ్య, నారాయణ రెడ్డి, యాదగిరి సత్తయ్య, దశరథం గౌడ్, వీరాస్వామి తదితరులు నీ నియంతృత్వ పోకడలు భరించలేక నేడు ఎక్కడ ఉన్నారో రియాజ్ ఆత్మ విమర్శ చేసుకోవాలని వారు పేర్కొన్నారు, నీ యూనియన్ లో పని చేసిన నాయకులను ట్రాన్స్ఫర్లు చేస్తే, చార్జిషీట్ లు ఇస్తే కాపాడుకోలేని నువ్వు, వంద ఏండ్ల చరిత్ర కలిగిన ఏఐటియుసి ని విమర్శించడమంటె ఆకాశం పై ఉమ్మివేసినట్లేనని వారు ఎద్దేవా చేశారు. అంతే కాకుండా మీ స్వంత యూనియన్ కార్యాలయాన్ని కూల్చివేస్తె అడ్డుకోలేని నువ్వు ఏఐటియుసి పై విమర్శలు తగదని వారన్నారు. నాడు నాయిని నర్సింహారెడ్డి ని ముంచినట్టు నేడు కవిత ను కూడా ముంచినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదని వారు అన్నారు. ఎక్కడో ఉండి సోషల్ మీడియాలో పోజులకె పరిమితమయ్యారు తప్ప కార్మికుల హక్కుల కోసం పోరాడిన దాఖలాలు ఏనాడూ లేవని వారు పేర్కొన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకోకపోతే కార్మికులే తగిన బుద్ధి చెప్తారని, ఇప్పటికైనా రియాజ్ అహ్మద్ సోషల్ మీడియా లో ఫోజులు మాని, అగ్రిమెంట్లపై అవగాహన పెంచుకోవాలని, భవిష్యత్తులో తమ నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని కార్మిక వర్గ సమక్షంలో ప్రత్యక్ష, ప్రతి చర్యలకు పాల్పడతామని వారు హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర జూపాక రాంచందర్, అర్జీ వన్, టూ, త్రీ బ్రాంచి కార్యదర్శులు ఆరెల్లి పోషం, జీగురు రవిందర్, మందల రాంచంద్రారెడ్డి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, నాయకులు మాదన మహేష్,రంగు శ్రీను, బోగ సతీష్ బాబు, ఆకునూరి శంకరయ్య, సిర్ర మల్లికార్జున్, మానాల శ్రీనివాస్, నాయిని శంకర్, బలుసు రవి, గుర్రం ప్రభుదాస్, కారంపూరి వెంకన్న, చెప్యాల భాస్కర్, గౌడిశల నరేశ్, వై.లెనిన్ , కండె కీర్తి శేఖర్, పొన్నం రంజిత్, మోటపలుకుల మహేందర్, వెంకటస్వామి, పూరెల్ల శ్రీనివాస్, అగ్గు శ్రీనివాస్, వి.గట్టయ్య, పొనగంటి రాజయ్య, వెంకటేష్, సాదరి రమేశ్, కుమారస్వామి, అనిల్, దాముక శ్రీనివాస్, వీరస్వామి, బండారి మల్లేష్, పోషం, దుగ్యాల తిరుపతి రావు, బండారి క్రాంతి, అమరగొండ పోషం, కె.సంపత్, కె.మల్లెశ్, నక్క రమేశ్, గందం శ్రీనివాస్, నరేశ్, శ్రీనివాస రెడ్డి, లక్ష్మయ్య, ధర్మయ్య ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# దసరా సెలవు మార్పుపై యాజమాన్యం స్పందించాలి

**– సిఐటియు నాయకులు వెంకటస్వామి–రాజేందర్.**



**మందమర్రి సెప్టెంబరు 29 (సామాజిక తెలంగాణ):**

సింగరేణి యాజమాన్యం దసరా సెలవు మార్పు, జూనియర్ అసిస్టెంట్ పరీక్షలపై వెంటనే స్పందించాలని సిఐటియు మందమర్రి బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి–అల్లి రాజేందర్లు పేర్కొన్నారు మందమర్రిలో త్వరలో జరగనున్న మహాసభల నేపథ్యంలో నూతన పిట్ కమిటీలను ఏర్పాటు చేసుకునే కార్యక్రమంలో భాగంగా ఆదివారం కాసిపేట 2గని పై ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా గత 15 రోజుల ముందుగానే యాజమాన్యంకు విజ్ఞప్తి చేశామని గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు దసరా సెలవు మార్పుపై యాజమాన్యంకు తెలియచేయగా ఇప్పటివరకు స్పందించకపోవడం సరైన విధానం కాదని అన్నారు. యాజమాన్యం చెల్లింపు తేదీని తెలియజేయకుండా లాభాలవాట సర్క్యులర్ ఇవ్వడం సరైనది కాదని దీన్ని ఆసరా చేసుకుని గుర్తింపు ప్రాథమిక సంఘాలు శనివారం రోజు 27న చెల్లింపులు చేస్తున్నారని ప్రకటనలు చేసుకొని కార్మికుల ఖాతాల్లో డబ్బులు పడకపోవడంతో ఇప్పుడు కార్మికులకు ఏం సమాధానం చెబుతారని అన్నారు.లాభాలు ఎక్కువ వచ్చిన కార్మికులకు లాభాలు తక్కువ పంచిస్తున్న సంఘాలు గుర్తింపు సంఘం నిరసనలు తెలుపుతున్నామనడం ప్రాతినిధ్య సంఘం మా గొప్ప అని చెప్పుకోవడం సరైనది కాదన్నారు. ఇప్పటివరకు అన్ని కార్మిక సంఘాలు జూనియర్ అసిస్టెంట్ పరీక్ష తేదీపై యాజమాన్యం స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్న కార్మిక సంఘాల విజ్ఞప్తులను పట్టించుకోకుండా మొండికి పోవడం సరైనది కాదని అన్నారు.దసరా సెలవు మార్పు,జూనియర్ అసిస్టెంట్ పరిక్షా తేదీ, మెడికల్ బోర్డ్ నిర్వహణపై గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు స్పందించి యాజమాన్యం దృష్టికి మరొక్కసారి తీసుకెళ్లాలని కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు స్పందించి కార్మికుల వారి కుటుంబాలతో దసరా పండుగను ఆనందంగా జరుపుకునేలా చూడాలని, ఇతర సమస్యల పరిష్కారం కోరుకు పాటు పడేలా చూడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాసిపేట 2 గని నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## రంగారెడ్డి నగర్ లో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన

**– అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సామాజిక తెలంగాణ, ప్రతి నిధి.**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 127 డివిజన్ రంగారెడ్డి నగర్, మరియు విజయనగర్ కాలనీలలోని దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గోని భక్తులకు వడ్డించారు.అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, దుర్గాప్రసాద్, భాస్కర్ రావు,చలపతి,వాసంశెట్టి,వెంకటేశ్వరరావు,వాసంశెట్టి నాగార్జున, మల్లం శ్రీనివాస్ గౌడ్, తోకల శ్రీనివాస్ రాంబాబు, బాలాజీ, డివిజన్ కాంగ్రెస్ నాయకులు మోటే శ్రీనివాస్ యాదవ్, బాలరాజ్, జ్ఞానేశ్వర్ రెడ్డి,రాకేష్ రామగిరి,బస్తి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నేడు డయల్ యువర్ డిఎం.

**- డిపో మేనేజర్ లక్ష్మీ సుధా**



**మహేశ్వరం, సెప్టెంబర్ 28, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**

నేడు డయల్ యువర్ డిఎం కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నామని మహేశ్వరం డిపో మేనేజర్ లక్ష్మీ సుధా ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం 12 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు డయల్ యువర్ కార్యక్రమంలో ప్రజలు, ప్రయాణికులు పాల్గొని సూచనలు, సలహాలను తెలియజేయాలని ఆమె తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం కోసం మహేశ్వరం నుండి వివిధ ప్రాంతాలకు బస్సు సర్వీసులను నడిపించడం జరుగుతుందని అన్నారు. మహేశ్వరం మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఫోన్ నెంబర్ 9959 2268 16 అనే ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## భగత్ సింగ్ మతోన్మాదాన్ని వ్యతిరేకించాడు.

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సామాజిక తెలంగాణ, ప్రతి నిధి.**

భారత దేశం ముద్దు బిడ్డ, చైతన్యనికి మారు పేరు యువకుల ఆరాధ్యం షహీద్ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా నేడు ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో వారి జగద్గిరిగుట్ట చివరి బస్టాప్, మక్దుమ్ నగర్ లలో ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించగా ఉమా మహేష్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వారికీ వ్యతిరేకంగా ఉద్యమం జరుగుతున్న సందర్భంలో కేవలం కాంగ్రెస్ వారే ఉద్యమంలో ఉండటం వల్ల రాదని విద్యార్థులు,యువకులు కూడా ఉద్యమంలో పాల్గొనాలని కమ్యూనిస్టు లు పిలుపునిచ్చాక యువత పెద్ద ఎత్తున పాల్గొనగ అప్పటికే రష్యా సోషలిస్టు రాజ్య ప్రభావంతో అజాద్ స్థాపించిన హిందూస్తాన్ రెవల్యూషనరీ పార్టీ లో సోషలిస్టు పేరును భగత్ సింగ్ చేర్చారాని ఆ విదంగా తన లక్ష్యం సోషలిస్టు రాజ్య స్థాపనే అని ప్రకటించాడని అన్నారు.చివరగా మరణించే సమయంలో కూడా లెనిన్ రాసిన పుస్తకం చివరలో ఉంది దాన్ని పూర్తి చెయ్యడం నా చివరి కోరికగా కోరాడని,ఆ విదంగా భగత్ సింగ్ కమ్యూనిజం ఇచ్చిన స్ఫూర్తితోనే ఒక విప్లవకారుడిగా తయారయ్యాడని అన్నారు.క్షమాబిక్ష కోరితే మరణశిక్ష రద్దాయేదాని కానీ తన లక్ష్యం ముందు ప్రాణం ముఖ్యం కాదని ఉరికొయ్యలను ముద్దాడిన గొప్ప వ్యక్తని అలాంటి భగత్ సింగ్ జయంతి నేడు క్షమాబిక్ష కోరిన సావర్కర్ శిష్యులు కూడా చెయ్యడం సిగ్గేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి స్వామి,మాజీ కార్యదర్శి వెంకటేష్,కోశాధికారి సదానంద్ శాఖ కార్యదర్శులు సహాదేవ్ రెడ్డి,వెంకటేష్,నర్సింహా రెడ్డి, జంబు,శ్రీనివాస్ చారీ, అశోక్ రెడ్డి,నర్సింహులు,నగేష్ చారీ,మత్తు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పులో బీజేపీకి గట్టి దెబ్బ



**సామాజిక తెలంగాణ సెప్టెంబర్ 28 వరంగల్ ప్రతినిధి మోమిన్**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీజేపీకి భారీ షాక్ తగిలింది.

24వ డివిజన్‌కు చెందిన బజరంగ్ దళ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, గోరక్ష ప్రముఖ్ సంగినేని రాజేష్ మరియు 25వ డివిజన్‌కు చెందిన బీజేపీ మాజీ డివిజన్ అధ్యక్షుడు గొండ లక్ష్మణ్ గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ బీజేపీ గత 12 సంవత్సరాల పాలనలో దేశ ప్రజలను మోసం చేసింది. స్విస్ బ్యాంక్‌లలోని నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో 10 లక్షలు వేస్తామని చెప్పి గద్దెనెక్కిన నాయకులు ఈ రోజు దేశంలోని సామాన్యుల నడ్డి విరుస్తున్నారు.వరంగల్ తూర్పులో బీజేపీకి చెందిన కీలక నేతలే ఇప్పుడు బీజేపీ వైఫల్యాలను గుర్తించి, మా ప్రియతమ నాయకులు, కె.సి.ఆర్ నేతృత్వానికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. ఇది రాబోయే రోజుల్లో బీజేపీకి పూర్ణ విరామం ప్రారంభం అవుతుందని చెప్పకనే చెబుతోంది.తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని, ప్రజలు బీజేపీకి తగిన బుద్ధి చెబుతారని నాకు పూర్తి నమ్మకం ఉంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ నాయకులు సీతారాం, సోను, మాజీ డైరెక్టర్ మోడం ప్రవీణ్, యువజన నాయకులు రాజ్ పటేల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ విజయదశమి మహోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సామాజిక తెలంగాణ, ప్రతి నిధి.**

ఈరోజు విజయదశమి మహోత్సవంలో భాగంగా ఏడవ రోజు కౌశికి దేవి అమ్మవారు అనుగ్రహిస్తుంది. ఈరోజు కౌశికి దేవి అమ్మవారిని దర్శించుకున్నట్లయితే ఆరోగ్యము గురించి రోగ రుగ్మతలు తలగను ఈతి బాధలు నివారణ అంకుటిత ప్రజ్ఞ కలుగును నవగ్రహ దోషములు తొలగును. కోరిన కోరికలు తీర్చి అన్నిటా జయమును కలగజేయును కోర్టు, నవగ్రహ దోషంలో తొలగను కావున ఆలయ ధర్మకర్త శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి మరియు లీడర్ శ్రీ కొలన్ నరసింహారెడ్డి ధర్మపత్ని పద్మమ్మ ప్రజలుకు మంచి ఆరోగ్యం రోగ నిరోధక శక్తి నవగ్రహ దోషాలు తొలగిపోవాలని కోరుతూ నిజాంపేట్ లో వెలసినటువంటి పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు అద్భుతమైనటువంటి శ్రీ కౌశకి దేవి పాసుపతం హెూమంలో పాల్గొని అమ్మవారిని ఆరాదించడం జరిగింది. ఓ పక్క ప్రసాదాలతో మంగళ తోరణాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారి యొక్క విజయదశమి అంగరంగ వైభవంగా జరుగుచున్నవి. ఈ కార్యక్రమంలో కొలన్ భద్ర రెడ్డి ,బొర్రా అశోక్, కడియాల ఇందిరా, జగన్ యాదవ్,ఏనుగుల మధుసూదన్ రెడ్డి, కొలన్ లక్ష్మారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి మరియు నిజాంపేట్ గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు భారీగా పాల్గొన్నారు.

## తల్లి దయ వుంటే అన్ని ఉన్నట్లే



**దౌల్తాబాద్ సామాజిక తెలంగాణ (సెప్టెంబర్ 28) సుచిత్ గౌడ్**
దౌల్తాబాద్ మండల కేంద్రం లోని స్థానిక పాపమ్మ గడ్డకు దుర్గాభవాని ఆలయంలో నవరాత్రులలో భాగంగా 7వ రోజు చాముండేశ్వరి అవతారంలో కొలువు దీరిన దుర్గాభవానిమాత పూజా కార్యక్రమంలో పాల్గొని ఒడి బియ్యం సమర్పించి మరియు తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ వారి ఆశీసులు తీసుకున్నారు. మనకు ఎల్లా వేళలా తల్లి దయ వుంటే అన్ని ఉన్నట్లే అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు శ్రీ సంభారపు నాగరాజు స్వాతి , శ్రీ ముత్యంగారి యాదగిరి లత తద్దితరులు పాల్గొన్నారు

## భగత్ సింగ్ జయంతి వేడుకలు



**మందమర్రి సెప్టెంబర్ 29(సామాజిక తెలంగాణ):**
స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని రిటైర్డ్ ఆర్మీ జవాన్,సింగరేణి ఎస్ అండ్ పీసీ ఉద్యోగి రాజేష్ పివ్వల్-రాణి పివ్వాల్ దంపతుల ఆధ్వర్యంలో మందమరి పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలోని దుర్గామాత మండపం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ విద్య వంతుల వేదిక రాష్ట్ర నాయకులు,సీనియర్ పాత్రికేయులు హెచ్ రవీందర్ మాట్లాడుతూ.. ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో బ్రిటిష్ సైన్యంతో పోరాడి శత్రువులను గడగడ లాడించిన గొప్ప స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ అన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన భగత్ సింగ్ ప్రతి భారతీయుడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని అన్నారు. భరత మాత కోసం తన యౌవనాన్ని అర్పించిన ఆయన త్యాగం మనందరికీ స్ఫూర్తిదాయకం అని యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని అవినీతి రహిత సమాజం కోసం దేశాభివృద్ధి కోసం చేయాలన్నారు. మాజీ సైనికుడు రాజేష్ ఫీహ్వల్ భారతదేశనికి చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర సమరయోధులను, సైనికులను గుర్తుంచుకొని వారి జయంతులను నిర్వహించడం భారతదేశ మీద ఉన్న గొప్పతనం ఆయనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి రచయిత సుందిల్ల రాజయ్య,ప్రముఖ వ్యాపారి పద్మశాలి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి దావనపల్లి తిరుపతి, వెంకటేష్,రామ్ రెడ్డి, లక్ష్మీదేవి,యువకులు పాల్గొన్నారు.

## దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఇలియాస్ మహమ్మద్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ





**భువనగిరి, సెప్టెంబర్ 28సామాజిక తెలంగాణ**
భువనగిరి పట్టణ 10వ వార్డు హౌసింగ్,బోర్డ్ భక్త భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రోత్సవాలు 6వ రోజు సందర్భంగా ఇలియాస్ మహమ్మద్ ఆధ్వర్యంలో,అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి, మాజీ 10వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ,కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ గత 14,సంవత్సరాల నుండి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కుల మతాలకు దుర్గ మాత శరన్నవరా,ఉత్సవాలు ఎంతో వైభవంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు,మాట్లాడుతూ భారతదేశంలో లౌకికతత్వానికి భిన్నత్వంలో ఏకత్వంలో సాంప్రదాయ పరిస్థితులను అనుసరించి,భువనగిరిలో కూడా దుర్గామాత వద్ద కులాలకు మతాలకు అతీతంగా మైనార్టీ సోదరులు అన్న ప్రసాద దాతగా నిలవడమే చారిత్రాత్మక విషయం,అని ప్రజలందరూ కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు శీలం క్రాంతి రెడ్డి,బింగి నరేష్,చిన్న సందీప్ రాజా మల్ల భరత్ వంశీ శ్రీకాంత్,శివ,తిలక్ సాయి అఖిల్,బిట్టు,మాటూరి బాలేశ్వర్,అమానత్ ఇమ్రాన్ ఇర్ఫాన్,తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసీస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం.!

**– ఇ నరేష్, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి.**





**28 సెప్టెంబర్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
రోజున సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యాన, జిల్లా నాయకులు మేరుగు చంద్రయ్య అధ్యక్షతన, అంతర్గాం మండలం, పెద్దంపేట లోని పార్టీ కార్యాలయాలలో, ప్రతి సంవత్సరం లాగా సెప్టెంబర్ 24 నుండి 30 వరకు మహాత్మా జ్యోతి రావు పూలే స్థాపించిన "సత్యశోధక్ సమాజ్" 153వ దినోత్సవాన్ని పురస్కరించుకొని "కుల నిర్మూలన సదస్సు" నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా.. సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఇ నరేష్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే ఆయన సహధర్మచారిణి సావిత్రిబాయి ఆనాడు సమాజంలో ఉన్న కుల,మత దురాచారాలను రూపుమాపటానికి అహర్నిశలు కృషి చేశారని, నిరుపేదవర్గాలను చేరదీసీ అక్షర్యాభ్యాసం చేసి చైతన్య పరిచారని, ఈనాడు దేశంలో పాలక ప్రభుత్వాలు ప్రజల మధ్య కుల మతాల పేరిట చిచ్చు పెడుతూ కుల దురాహంకార దాడులకు, హత్యలకు కారకులవుతున్నారని, ఈ పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, బ్రాహ్మణయ హిందుత్వ పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఇంకా ఈ సధస్సుకు పార్టీ జిల్లా నాయకులు ఐ రాజేశం, కోడిపుంజుల జ్యోతక్క, కొల్లూరి మల్లేష్, పైడిపల్లి రమేష్, పెద్దంపేట తాజా మాజీ ఉపసర్పంచ్ కోడిపుంజుల భూమేష్, పార్టీ డివిజన్, మండల నాయకులు ఆరుమాల్ల తిరుపతి, సమ్మెట తిరుపతి, మాలెం తిరుపతి, ఇ బాబు, ఎన్ రమేష్, కె స్వప్న, కె చంద్రయ్య, పి అమృతమ్మ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు. కొల్లూరి మల్లేష్ మండల కార్యదర్శి సీ పీ ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అంతర్గాం మండల కమిటి పెద్దపల్లి జిల్లా.

# నియామక పత్రాలు అందజేసిన మద్దిశెట్టి సామెల్

**సామాజిక తెలంగాణ సెప్టెంబర్ 28 సరోజినసరోజనపురం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, సరోజనాపురం గ్రామంలో, భారతీయ యువ సేవా సంఘ్ ( బి వై ఎస్ ఎస్ ) ఆధ్వర్యంలో, మద్దిశెట్టి సామేలు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు & ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జ్ ఆధ్వర్యంలో నియామక పత్రాలు అధికారికంగా అందజేయబడ్డాయి.



**నియామక వివరాలు:**
సవళ్ళ గోపిరాజు గారు, తండ్రి: శ్రీ రామమూర్తి, రాఘవపురం గ్రామం, చింతలపూడి మండలం, ఏలూరు జిల్లా -చింతలపూడి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. బొంకురి ఆదినారాయణ తండ్రి పాపయ్య, రాఘవపురం గ్రామం, చింతలపూడి మండలం, ఏలూరు జిల్లా - చింతలపూడి మండల ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. ఈ నియామకాలు భారతీయ యువ సేవా సంఘ్ ( బి వై బి వై ఎస్ ఎస్ ఎస్ ఎస్) కార్యకలాపాలు, సేవా కార్యక్రమాలు మరియు సంస్థ బలోపేతం కోసం చేయబడ్డాయి. బి వై ఎస్ ఎస్ అనేది భారత ప్రభుత్వ మినీ స్టేట్ ఆఫ్ హోమి హౌసింగ్ & ఎమ్మెస్ ఎం ఇ కి అనుబంధంగా పనిచేస్తూ, రాష్ట్రీయ ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్ సంఘ్ ( ఆర్ఎస్ఎస్) ఆదేశాలు, స్ఫూర్తి, సేవా సిద్ధాంతాలకు అంకితమై ఉంది.

కొత్తగా నియమితులైన బాధ్యులు సమాజ సేవా దృక్పథంతో, నిజాయితీ, నిబద్ధత, అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు.

మద్దిశెట్టి సామేలు
తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు & ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జ్
భారతీయ యువ సేవా సంఘ్ ( బి వై ఎస్ ఎస్

# ఎస్సీలకు జడ్పీటీసీ,ఎంపీపీ పదవులకు రిజర్వేషన్ లు - కల్పించకపోతే దండోరా చావు డప్పు మోగిస్తాం

**బి.రామాంజనేయులు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగులాంబ గద్వాల జిల్లా**

**జోగులాంబ గద్వాల జిల్లా(సామాజిక తెలంగాణ దినపత్రిక)సెప్టెంబర్ 28 :**
ఆదివారం గద్వాల పట్టణంలోని డీకే బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ... .రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గములో ఉన్న ఐదు మండలాల్లో జడ్పీటీసీ,ఎంపీపీల పదవుల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా ఎస్సీ లకు కేటాయించక పోవడం దారుణం అని జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు ఆరోపించారు. రిజర్వేషన్లపై పునః పరిశీలించి ఎస్సీలకు జడ్పిటిసి ఎంపీపీ ఒక్కొక్క స్థానాన్ని కేటాయించాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేశారు. ఐదు ఏళ్లలో ఎస్సీ జనాభా ఇంకా పెరిగి వారిలో కొత్త ఓటర్లు పెరిగినా కానీ



ఎంపీపీ,జడ్పీటీసీ స్థానాల్లో ఎక్కడ కూడా రిజర్వేషన్లు లేకపోవడంతో పాటు రాజ్యాంగ ప్రకారం రావాల్సిన కోట కూడా వారికి దక్కక పోవడంలో ఆ సామాజిక వర్గానికి పూర్తి స్థాయిలో అన్యాయం జరుతున్నట్టు కనిపిస్తుంది. దీనిపై ఇక్కడున్న అధికారులు,ప్రభుత్వం పెద్దలు జోక్యం చేసుకొని ఎస్సీ సామాజికవర్గానికి న్యాయం చెయ్యాలని జిల్లా బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఎస్సీ వర్గానికి రావాల్సిన రిజర్వేషన్ లు వారికి కేటాయించాలని లేకపోతే వారికి పూర్తి అండగా ఉంటామని వారి రిజర్వేషన్లు అమలయ్యేంత వరకు దండోరా మోగిస్తూ,వారి తరపున ఉద్యమానికి కూడా సిద్ధమని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే,శ్యామ్ రావ్,జిల్లా ఉపాధ్యక్షురాలు మంజుల నరసింహ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్,రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్ ,పట్టణ అధ్యక్షులరాలు రజక జయశ్రీ,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, మహిళ మోర్చా శోభారాణి,బిజెపి సీనియర్ నాయకులు గాంజ సాయి,మోహన్ నరేష్ గౌడ్,శేఖర్,ఉప్పెర్ శ్రీను,25వార్డ్ శంకర్,వాసు, తదితరులు ఉన్నారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఐక్యమత్యం కావాలి రాజ్యాధికారం సాధించుకోవాలి

**రాజ్యాంగాన్ని చదవండి హక్కులు తెలుసుకుందాం - మహనీయులు కలరుగన్న రాజ్యాన్ని స్థాపిద్దాం**
**మాచర్ల ప్రకాష్ భీమ్ ఆర్మీ,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి**

**జోగులాంబ గద్వాల జిల్లా(సామాజిక తెలంగాణ దినపత్రిక)సెప్టెంబర్ 28 :**
మల్దకల్ మండల కేంద్రంలో భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు మేళ్లచెరువు వర్షిత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జ్ మాచర్ల ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.... భీమ్ ఆర్మీ దేశంలో 27 రాష్ట్రాలలో పేద వర్గాల అభ్యున్నతి కోసం పని చేస్తుందన్నారు. తెలంగాణలో భీమ్ ఆర్మీని



గ్రామ గ్రామాన బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్,కాన్సిరాం పూలే ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకొని సంఘటితమై తిరిగి సమాజానికి పనిచేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదవాలని అన్నారు. అట్టడుగునున్న వర్గాలు రాజకీయంగా,సామాజికంగా,ఆర్థికంగా,ఎదిగేందుకు భీమ్ ఆర్మీ బలంగా పనిచేస్తుందని అన్నారు నడిగడ్డలో ప్రతి గ్రామ గ్రామాన భీమ్ ఆర్మీ సైన్యం తయారు చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ దారిలో నడిచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకొని భారత రాజ్యాంగం చదువుకొని సంఘటితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా భీమ్ ఆర్మీ ఉపాధ్యక్షులు ఏక్లాస్ పురం, పుట్టప్రసాద్,జోగులాంబ గద్వాల జిల్లా స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు సురేష్,జోగులాంబ గద్వాల జిల్లా స్టూడెంట్ ఫెడరేషన్ కోఆర్డినేటర్ తుమ్మలచెరువు విజయ్,కేటి దొడ్డి మండలం భీమ్ ఆర్మీ అధ్యక్షులు వీరేష్, నర్సింహులు,పి. రమేష్,వివిధ గ్రామాల నుంచి వచ్చిన భీమ్ ఆర్మీ కార్యదర్శులు,మల్దకల్ మండల యువకులు,రాముడు,రాము జయప్రకాష్,బిజ్వారం ప్రసాద్,మద్దెల బండ ప్రసన్న, పాల్గొనడం జరిగింది ఈ సమావేశం నిర్వహించి విజయవంతం చేయ

# అభివృద్ధి సంక్షేమ మార్గంలో రాష్ట్ర ప్రభుత్వం

**– అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**



**కారేపల్లి సామాజిక తెలంగాణ..**
రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి, పేదల సంక్షేమ మార్గం నడుస్తుందని వైరా ఎమ్మెల్యే మాలాతో రాందాస్‌నాయక్ అన్నారు. కారేపల్లి మండలంలో వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదల స్వంతింటి కల ఇందిరమ్మ ఇంటితో సాకారం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హాయాంలో 10 ఏండ్లు ఎదురు చూచిన అర్హుల్కెన వారికి డబల్ బెడ్ రూమ్ అందలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లులేని పేదలను గుర్తించి వారికి విడుతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయటమే కాక బిల్లులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుందన్నారు. ఆకాలవర్షాలతో నష్టపోయిన రైతుల పంటలను సర్వే చేయించి వారికి పరిహారం ఇవ్వటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నాసిరకమైన బతుకమ్మ చీరలను పంపిణి చేసిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అడపడుచులు అనందించేలా నాణ్యమైన చీరలను అందిస్తుందన్నారు. ప్రజాశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియా కొరత సృష్టిస్తుందని దానిని అధికమించటానికి రాష్ట్రం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు పోతుందన్నారు. అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన సింగరేణి మండలం బీటీ రోడ్ల పనులకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపన చేశారు. భాగ్యనగర్‌తండా నుండి పోలంపల్లి వరకు రూ.80 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు, భజ్యాతండా–గిద్దవారిగూడెం వరకు రూ.170 లక్షలతో నిర్మించునున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పనులు నాణ్యత లోపాలు లేకుండా గ్రామస్తులు పర్యవేక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీడీవో పీ.శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, బానోత్ రాంమూర్తి, బానోత్ దేవ్లానాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, గుగులోత్ భీముడు, హీరాలాల్ ,దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, పెద్దబోయిన ఉమాశంకర్, ఆలోత్ ఈశ్వరీనందరాజ్, బానోత్ రూప్ల, అజ్మీర ఈర్యా, కిలారి అప్పారావు, దారావత్ హేమలత బాలాజీ, అజ్మీర హేమ్లానాయక్, హచ్చు , నవీన్, రాజేష్ , రాజ్ కుమార్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత ‘గీత’ను మార్చేస్తుంది- విభిషణ్ ప్రభుజీ



**జహీరాబాద్, సామజిక తెలంగాణ ప్రతినిధి, సెప్టెంబర్ 28:**
విధి రాతను సైతం మార్చగలిగే శక్తి ఒక్క భగవద్గీత కే ఉందని, అయితే నిత్య జీవితంలో భగవద్గీత ను చదువుతూ ఆచరణలో పెట్టడం ద్వారానే ఇది సాధ్యమవుతుందని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధి శ్రీ విభిషణ్ ప్రభుజీ పేర్కొన్నారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణం లోని శ్రీ మాణిక్ ప్రభు వీధిలోని దుర్గాదేవి మంటపంలో జరిగిన 174 వ నగర సంకీర్తన అనంతరం ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో ఆయన పాల్గొని ప్రవచించారు. భగవద్గీత జీవన విధానమని చెబుతూ ప్రతినిత్యం ఒక శ్లోకాన్ని పారాయణం చేయడం ద్వారా దైనందిన జీవితం సుఖమయంగా సాగుతుందని వివరించారు. ప్రాపంచిక సుఖాల కోసం వెంపర్లాడుతూ శాశ్వతమైన ఆనందానికి దూరమవుతున్నాడని, శాశ్వతమైన కృష్ణుడి ప్రేమను పొందడానికి భగవద్గీత ను ఒక ఉపకరణంగా ఉదహరించారు. కృష్ణ భక్తి రస భావనలో లీనమై భగవంతుడికి తనను తాను అర్పించుకోవడమే కృష్ణ తత్వమని సెలవిచ్చారు. కురుక్షేత్ర సంగ్రామం నుండి వెనకడుగు వేసిన అర్జునుడికి గీతోపదేశం చేయడం వల్లే అర్జునుడు తన కర్తవ్య నిర్వహణ చేపట్టి విజయం సాధించినట్లు తెలిపారు. విజయానికి అడ్డంకులు చాలా ఉంటాయని అయితే లక్ష్య సిద్ది కోసం కార్యోన్ముఖులై ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. అంతకుముందు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాణిక్ ప్రభు వీధిలో ప్రతిష్టించిన దుర్గాదేవి మంటపంలో నగర సంకీర్తన బృందం అమ్మ వారిని కొలుస్తూ కీర్తనలు ఆలపించారు. హరేకృష్ణ మహమంత్రం, ప్రభుపాదుల వారి ప్రార్థనలతో ప్రారంభమైన సంకీర్తన నరసింహ హారతితో ముగిసింది. ఆద్యంతం భక్తి భావనలో కొనసాగిన నగర సంకీర్తన అహుతులను తన్మయ్యత్వంలో ముంచేసింది. ఇదిలా ఉండగా జహీరాబాద్ మండలం లోని హుగ్గెల్లి గ్రామంలోనూ 139 వ పల్లె సంకీర్తన అట్టహాసంగా జరిగింది. గ్రామ ఆంజనేయ స్వామి మందిరం నుండి కృష్ణ కీర్తనలతో ప్రారంభమైన పల్లె శోభాయాత్ర గ్రామ ప్రధాన వీధుల గుండా సాగింది. గ్రామ చిన్నారులతో పాటు మహిళలు, పరిసర ప్రాంతాల భక్తులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ...



**మందమర్రి సెప్టెంబర్ 29 (సామాజిక తెలంగాణ):**
సద్దుల బతుకమ్మ పురస్కరించుకొని మందమరి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జి బి సంజయ్ కుమార్ మహిళలకు చీరలు పంపిణీ వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ ఆడుకోవడం అనేది తెలంగాణ సంప్రదాయమని వివిధ రకాల పూలను పూజించడం పూలను బతుకమ్మగా తీర్చడం మనకు గత కొన్ని సంవత్సరాలుగ ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు.ప్రపంచంలో పూలను పూజించే పండుగ ఎక్కడా లేదని కేవలం మన తెలంగాణలో ఉందని అది మన అదృష్టంగా భావించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద మహిళలకు దసరాకు చీరలు ఇవ్వాలని సోయ కూడా లేదని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని మండిపడ్డారు.చంద్రబాబు నాయుడు డ్వాక్రా గ్రూప్ సంఘాల మహిళలను ఆర్థికంగా ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి పునాదులు వేసిన గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు. మహిళలు ముఖ్యంగా ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే ఈ రాష్ట్రం బాగుపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని ఆ దుర్గామాత దీవెనలు అందరికీ ఉండాలని అందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు మంమమరి మార్కెట్లో గునుగు, సీతమ్మ,బంతి వివిధ రకాల పూలను ఆయన కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్,జూపాక సంధ్య, జయ, సుకన్య, కవిత, సుగుణ,భాగ్య,కారం రాజు, ఓడ్నాల సత్యనారాయణ,శ్రీను, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏదులలో ఉచిత కంటి వైద్య శిబిరం




**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ సెప్టెంబర్ (28):**
హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏదుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ నానక్ రామ్ గూడ వారిచే సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు హరిత ఫౌండేషన్ నిర్వాహకులు రాము యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు కంటి వైద్య శిబిరం ప్రారంభం అవుతుందన్నారు. కంటి పరీక్ష చేసిన తర్వాత అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు, ఆపరేషన్, (హైదరాబాదు)లో చేయించడం జరుగుతుందన్నారు. కంటి సమస్యతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## హనుమాన్ దేవస్థానంలో లలితా దేవి అలంకరణలో దుర్గామాత



**సెప్టెంబర్ 28 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)**
సనత్ నగర్ డివిజన్ హనుమాన్ దేవస్థానంలో దేవి నవరాత్రులు భక్తుల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి భవాని మాలాధారణ లో ఉన్న అమ్మవారి సన్నిధిలో భవాని భక్తులుఎంతో భక్తి శ్రద్దలతో అమ్మవారి చుట్టూ 108 ప్రదిక్షణలు చేస్తున్నారు ఆలయ అర్చకులు సుదర్శనాచార్యులు రిపంజయ్ శర్మ భక్తులతో సామూహిక లలిత సహస్ర కుంకుమార్చనలు చేయిస్తున్నారు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి లలితాదేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ ఈవో సత్యనారాయణ ప్రధాన అర్చకులు పరాశరం రవీంద్ర చార్యులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు

## మహా చండి దేవి అలంకారణలో శ్రీ రాజరాజేశ్వర స్వామి అమ్మవారు.



**మహేశ్వరం, సెప్టెంబర్ 28, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**
శ్రీ రాజరాజేశ్వర స్వామి అమ్మవారు ఆదివారం ఏడవ రోజు మహా చండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. హెూమం, పూజా కార్యక్రమంలో శివ గంగ దేవాలయ చైర్మన్ అల్లె కుమార్ దంపతులు, కాట్రావత్ లోకేష్ సబితా దంపతులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని లోకేష్ సబిత దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు రాకేష్, వెంకటేష్, దినేష్, బాలయ్య, మల్లేష్, కరోళ్ల చందు ముదిరాజ్, యాదగిరి ఈవో మురళీకృష్ణ అర్చకులు వీరేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సుందర్ నగర్ దుర్గామాత అమ్మవారి ఆలయంలో అన్నదాన కార్యక్రమం



**సెప్టెంబర్ 28 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)**
సనత్ నగర్ డివిజన్ సుందర్ నగర్ కాలనీలో సనత్ నగర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ పుట్టల శేఖర్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల సందర్భంగా దుర్గామాత ఆలయంలో ప్రతిరోజు భక్తులచే కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు ఆదివారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ మాజీ పాలకమండలి సభ్యులు కొలను భూపాల్ రెడ్డి సుందర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కంజర్ల అమర్నాథ్ విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు వచ్చిన ముఖ్య అతిథులకు పుట్టల శేఖర్ శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థిని సన్మానించిన గ్రామస్తులు



**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ సెప్టెంబర్ (28):**
మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామానికి చెందిన గగనం నారాయణ లక్ష్మి, దంపతుల కూతురు భవాని మహబూబాబాద్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సంపాదించింది. ఆదివారం భవాని ని గ్రామస్తులు శాలువాతో సన్మానం చేశారు భవాని తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి ప్రభుత్వ ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థిని ఉన్నత చదువులు చదివి పీజీ పూర్తి చేసుకుని నిరుపేదలకు వైద్యం అందించాలని గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని భవానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గగనం నరహరి, తిరుపతయ్య గౌడ్, ఏసోబు, బీసీ సంఘం అధ్యక్షులు వెంకటయ్య యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఈశ్వరయ్య, గుడ్ల కురుమయ్య, కృష్ణయ్య, చంద్రు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..



**(సామాజిక తెలంగాణ)పరిగి,సెప్టెంబర్ 28,:**
పరిగి మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజా కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అధికారులు,స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి లబ్ధిదారులతో కలిసి నూతన గృహప్రవేశంలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.తమ సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ పోటీ

**వార్డు స్థాయి నుండి జడ్పీటిసి వరకు పోటీ**

**బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు**



**జోగులాంబ గద్వాల జిల్లా(సామాజిక తెలంగాణ దినపత్రిక) సెప్టెంబర్ 28,ఎర్రవల్లి మండలం :**
త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు.జిల్లాలోని 13 జడ్పీటిసి స్థానాలు13 ఎంపీపీ స్థానాలకు తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు బరిలో దిగుతారని అన్నారు. అదేవిధంగా ఎంపీటీసీలు, సర్పంచులు,వార్డ్ మెంబర్లకు పార్టీ తరఫున పోటీలో ఉంటారని అన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాలపై వారిగా కసరత్తు చేసారని ఆయన అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయా గ్రామాలలో నీలి జెండా ఎగురవేయడానికి కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారని అన్నారు.పార్టీ ఎజెండా ప్రకారము జనరల్ స్థానాలలో బీసీలకు అధిక ప్రాముఖ్యతను ఇచ్చి బరిలో నిలుపుతామని ఆయన అన్నారు. జిల్లాలోని అంబేద్కరిస్టులు, బహుజన భావజాలం ఉన్నవాళ్లు తమకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

**సింగరేణి కాలనీస్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ కోసం భారత్ ఫ్యూచర్ సిటీ హైదరాబాద్ లో 10 ఎకరాల భూమిని కేటాయించిన**

**రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కృతజ్ఞతలు తెలియజేసిన బిసి అండ్ ఓ బి సి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్**

**28 సెప్టెంబర్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
ఈ విషయాన్ని ప్రతిపాదించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి రాష్ట్ర మంత్రివర్యులు డి శ్రీధర్ బాబు కి బీసీ అండ్ ఓ బి సి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అమీర్ శెట్టి నాగేశ్వరరావు అధ్యక్షులు అధ్యక్షులు నల్లపూరి రమేష్ జనరల్ సెక్రెటరీ పెంచాలా తిరుపతి ఆర్ జి వన్ అధ్యక్షులు బిసి అండ్ ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలియజేయుచున్నాము

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సామాజిక తెలంగాణ, ప్రతి నిధి.**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుందిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ జె ఎన్ ఎన్ యూ ఆర్ ఏం బి ఆర్ ఎస్ 19 వార్డ్ ప్రెసిడెంట్ సోమరాజు మరియు బీజేపీ పార్టీ నుండి సుమారు 100 మంది కార్యకర్తలు ఈ రోజు ఎస్సీ సెల్ కన్వీనర్ సాల్మన్ రాజు, బాలరాజ్, కమలమ్మ, వెంకటష్, రాజు ల ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.ఆదేవింధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడంజరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని హన్మంతన్న తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసీగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి , 126 డివిజన్ అధ్యక్షులు గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో గేదె మృతి



**కారేపల్లి సామాజిక తెలంగాణ...**
విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం విశ్వనాథపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. విశ్వనాథపల్లికి చెందిన దొంతు దాసు తన పాడి గేదె ను ఆదివారం మేతకు గ్రామ సమీపంలోని సుబాబుల్ తోటకు తీసుకెళ్లాడు. సుబాబుల్ తోటలో వ్యవసాయ బావులకు వెళ్ళు విద్యుత్ లైన్ వైరు తెగి నెలపై పడి ఉంది. మేతకు వెళ్ళిని గేదె ఆ విద్యుత్ వైరు తాకి అక్కడికక్కడే మృతి చెందింది. గమనించిన రైతు దాసు వెంటనే గ్రామస్తులకు తెల్పటంతో ఆ లైన్ విద్యుత్ ని నిలిపివేశారు. దీనికి సంబంధించి బాధిత రైతు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు.

# భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన- పి.వై.ఎల్.జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య



జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక)సెప్టెంబర్ 28 :
గద్వాల పట్టణంలో భగత్ సింగ్ 118 జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారతదేశ స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగ పోరాడి ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని అన్నారు.మన దేశ భవిష్యత్తును కాపాడుకోవడం కోసం దేశంలో ఉన్న విద్యార్థులు,యువకులు విప్లవ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ ల పోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా మరో స్వతంత్ర పోరాటానికి యువతీ, యువకులు, ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం,ప్రధాని నరేంద్ర మోడీ మతోన్మాద ఫాసిస్టు భావజాలాన్ని ప్రతి మనిషిలో చొప్పించడం కోసం బలవంతపు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.మతోన్మాద ఫాసిస్టు భావజాలానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రతి మనిషిని అణచివేస్తున్నారు.నక్సలిజం పేరుతో అమాయకులైన ఆదివాసీలను,గిరిజనులను వందలాది మందిని తమ రక్షణ బలగాల చేత చంపి వేస్తున్నారు. దేశాన్ని,దేశంలో ప్రజలను కాపాడాల్సిన ప్రభుత్వాలు, పాలకులు,రక్షణ బలగాలు నక్సలిజం పేరుతో ప్రజలను, ఆదివాసీలను,విద్యార్థులను, యువకులను, మేధావులను సైతం సంవత్సరాల తరబడి జైల్లో నిర్బంధిస్తూ,బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో నిత్యం మారణ హెూమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ మతోన్మాద ఫాసిస్టు బిజెపి ప్రభుత్వం,మోడీ అమిత్ షా విధ్వంసం కొనసాగిస్తున్న మారణకాండ కు వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఈ దోపిడీ వ్యవస్థను కూల్చివేయడానికి సిద్ధపడాలని అన్నారు.అదే పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో లత్తిపురం రవి, రాము,ఆంజనేయులు,భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్ మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణి

**-అమీన్పూర్ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్**

**-కుల వివక్ష రూపుమాపేందుకు సామాజిక సమరసత అభియాన్**

**-మానవులందరు సమానమేనని, ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలని పిలుపు**

**-పాల్గొన్న మాజి ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ, ఆర్ ఎస్ ఎస్ నేత ప్రసాద్, గోదావరి అంజిరెడ్డి**





**సామాజిక తెలంగాణ పటాన్ చెరు ప్రతినిధి**
అమీన్పూర్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు ఆదివారం పటేల్ గూడ లొ బట్టల పంపిణి చేశారు. ఆయన నూతనంగా నిర్మించు కున్న ఇల్లు ని ఈ కార్యక్రమం తోనే గృహప్రవేశం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంతొ పాటు ఆర్ ఎస్ ఎస్ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సామాజిక సమరసత అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజి ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ, ఆర్ ఎస్ ఎస్ సీనియర్ నేత ప్రసాద్, గోదావరి అంజిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజి ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ మాట్లాడుతూ,ఈర్ల రాజు చేస్తున్న కార్యక్రమం అభినందనీయమని అన్నారు. రాజు ను చూసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తాను ఆర్ ఎస్ఎస్ లొ 60 సంవత్సరాలు గా సేవకుణ్ణి అని అన్నారు. మొన్న రాత్రి ఒక టీవీ లొ చూస్తే బాదేసిందని చాలా వరకు టీవీలు అమ్ముడు పోయాయని ఆవేదన చెందారు. విదేశీయులకు సపోర్ట్ చేస్తూ మన దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నరని అన్నారు. దేశాన్ని విచ్చిన్నం చెయ్యడానికి కుట్ర పూరితంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 400 వందల ఏళ్ల నుండి రాజులు, రాజ్యాలు పోయిన రామ మందిరం నిర్మించలేకపోయారని అన్నారు. ఆనాడే రామరాజ్యం రావాలని డా. బి ఆర్ అంబేద్కర్ రాజ్యంగం మొదటి పేజీలో రాముడి చిత్ర పటాన్ని పెట్టి రాజ్యాంగాన్ని రాసాడని గుర్తు చేశారు. కాని తర్వాత పాలకులు అనేక మార్లు రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మార్చుకున్నారని విమర్శించారు. కులాల మతాల మధ్య విభేదాలు సృష్టించి ఒక కుట్ర పూరితంగావ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆర్ ఎస్ ఎస్ విధానం ప్రకారం మనుషులు అందరూ సమానమే నని అన్నారు. కాని కమ్యూనిస్టులు చైనా, పాకిస్థాన్ లతో కలిసి కుట్రలు లేపు తున్నారని అన్నారు. కుల రహిత సమాజం అనే పదం ఆర్ ఎస్ ఎస్ నుండి వచ్చిందని అన్నారు. కాని కమ్యూనిస్టులు కులాల మధ్య చిచ్చు పెట్టి విదేశాలకు సపోర్ట్ గా మాట్లాపుతున్నారని ఆర్ ఎస్ ఎస్ ని బదునాం చేస్తున్నారని అన్నారు. కుల రహిత సమాజం నిర్మాణం ఆర్ ఎస్ ఎస్ తోనే సాధ్యమని ఆనాడే బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పారని గుర్తు చేశారు. కాని రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేత పట్టుకొని ప్రతి రోజు కథలు చెబుతూ ఊరూరా తిరుగుతూ ప్రజలను రెచ్చిగొట్టి కుట్రలు చేస్తున్నారని అన్నారు. 100 సంవత్సరాల నుండి ఆర్ ఎస్ ఎస్ పనిచెస్తుందని అన్నారు. సనాతన ధర్మం ఒక ఆచారం అందులో కులాలు ఉండవని అన్నారు. అందరూ బాపనోళ్ళ మీద పడి ఏడుస్తారని అన్నారు. పదో పరకో తీసుకొని వారు పూజలు చేస్తారు తప్ప కులవివక్ష పాటించరు అని అన్నారు. బాపనోళ్ళ ఎక్కడన్నా రాజకీయాల్లో ఉన్నారా..? ఒక్క సర్పంచ్ అయిన అయ్యారా అని ప్రశ్నించారు. దేశంలో కొన్ని పార్టీలు వారు ఒక్కటి అయ్యారని పరాయి మతస్తులకు సపోర్ట్ చేస్తున్నారని అన్నారు. హిందూ ధర్మం లొ కులాలు లేవని కేవలం ధర్మం మాత్రమే ఉందని అన్నారు. శ్రీకృష్ణుడు జాంబవి అనే మహిళను పెళ్లి చేసుకుని కొడుకును కూడ కన్నాడని, అందరూ ఒకే ఇంట్లో ఉండేవారని చెప్పారు. కొంత మంది విదేశీ శక్తులతొ కలిసి దేశాన్ని విచ్చిన్నం చెయ్యడానికి కులాల మధ్య కొట్లాటలు పెట్టి కుటుంబాల అవినీతి సామ్రాజాన్ని కాపాడు కోవడానికి కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టారు.మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందని పేద ప్రజలందరికీ బియ్యం ఉచితంగా ఇస్తుందని అన్నారు. ఆరోగ్య బీమా, ప్రమాద భీమా కల్పిస్తుందని మోదీసేవలో దేశం ముందుకు పోతుందని అన్నారు. కులమతాలకు అథితంగా అందరం కలిసి పని చెయ్యాలని దేశాన్ని రక్షించు కోవాలని సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, రుద్రారం శంకర్, మెట్టు శ్రీధర్ కుమార్ లు మాట్లాడి ఈర్ల రాజు ముదిరాజ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, బిజెపి స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్లపై వర్షపు నీరు నిలుస్తుండడంతో నాట్లు వేసి నిరసన తెలిపిన బిజెపి శ్రేణులు.

**28సెప్టెంబర్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
ఎమ్మెల్యే మరియు మున్సిపల్ అధికారులకు విధ్వంసం మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని ఆరోపించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్.
గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ఎల్బీనగర్ వెళ్లే సాక్రేట్ హార్ట్ స్కూల్ ముందు వర్షపు నీరు నిలవడం, రోడ్డు పూర్తిగా విధ్వంసం కావడాన్ని నిరసిస్తూ బిజెపి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు నిలిచిన నీటిలో నాట్లు వేసి మొక్కలు నాటి వినూత్నంగా నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, సేవా అభియాన్ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ 6 గ్యారంటీలు, 66 అబద్ధపు హామీలతో గద్దనెక్కిన రాష్ట్ర సర్కార్ లో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శాసన సభ్యులైన మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారు అభివృద్ధి చేస్తాను అని చెబితే తమ సొంత కష్టంతో నిర్మాణం చేసుకున్న భవనాలను స్వయంగా కూల్చుకొని సైతం గోదావరిఖని సమాజం



స్వాగతించిందని, కానీ ఎమ్మెల్యేకు కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని, వేలాది మంది నిత్యం ప్రయాణించే మరియు అనేక స్కూలు కలిగి స్కూల్ జోన్ కారిడార్ గా ఉన్న వన్ టౌన్ నుండి ఎల్బీనగర్ మీదుగా వెళ్లే రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని, చిన్న వర్షాలకే రోడ్లపై నీళ్లు నిలిచే పరిస్థితి ఉందని తక్షణమే దసరా సెలవుల నేపథ్యంలో భవిష్యత్తులో విద్యార్థులు ఇబ్బంది పడకుండా రోడ్డు నిర్మాణం చేపట్టి నీటి నిల్వ కాకుండా చూడాలని స్థానిక శాసనసభ్యులు, మున్సిపల్ అధికారులను భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా అభియాన్ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్, లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, తిలక్ నగర్ మండల అధ్యక్షులు ఐత పవన్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రంజిత్, అందె రాజ్ కుమార్, మెరుగు శ్రీనివాస్, రాకేష్, మామిడి రమేష్, పల్లె వంశీ, చెన్నూరి రమేష్, మండల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**విప్లవ ఉద్యమాలకు దిక్సూచి భగత్ సింగ్**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 118వ జయంతి**

**సామాజిక తెలంగాణ, సెప్టెంబర్ 28 ఆందోల్ ప్రతినిధి**

నారాయణఖేడ్ నియోజకవర్గం లోని రానాపూర్ గ్రామంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో విద్య రంగ సమస్యలపై ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. స్వాతంత్ర ఆకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమం తరంగం ఆంగ్లేయులపై ఎగసిపడి యువతను స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యులు చేసిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు. పన్నెండేళ్ళకే భారత జాతి విముక్తి కోసం ఉద్యమం ప్రయాణాన్ని



అవపోసన పట్టి 14 ఏళ్లకే భారత స్వతంత్ర సంగ్రామం లోకి అడుగులేసి 23 ఏళ్లకే ఉరితాళ్లు ముద్దాడిన వేగుచుక్క అని అన్నారు ధైర్యానికి దేశ భక్తికి ప్రతీకగా వీరత్వానికి మారుపేరుగా నవతరానికి భగత్సింగ్ ఒక స్ఫూర్తిగా నిలిచాడని ఆయన పేర్కొన్నారు జలియన్ వాలాబాగ్. దారుణాలు చూసి రగిలిపోయి సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకులపై ఉద్యమాన్ని మహా ఉద్యమంలో సాగించాడు సహాయక నిరాకరణ. ఉద్యమంలో పాల్గొని 1926లో నవజీవన్ భారత్ సభ అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటు చేసి యువత ను ప్రోత్సహించాడు హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను స్థాపించి స్వాతంత్ర పోరాటాన్ని కొనసాగించాడు అని అన్నారు నేటి విద్యార్థులు యువత ఆయన స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు ఆనాటి వారి త్యాగాలను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చరిత్రను వక్రీకరించుతున్నదని. విద్యను సైతం కాషాయీకరణ చేస్తూ అమరుల త్యాగాలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు మత చాందస వాద విధానాలు సామ్రాజ్య వాద దోపిడి పాలసీపై తిరుగుబాటు చేసేందుకు త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత విద్యార్థులు అంతరాల వ్యవస్థను ధ్వంసం చేస్తూ సమాజ మార్పు కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరానికి ఫ్యూచర్ సిటీ మణిహారం

**- పదేళ్లు అధికారం ఇస్తే ఇతర దేశాలకు ఆదర్శంగా నిర్మిస్తాం.**

**- సీఎం రేవంత్ రెడ్డి.**

**మహేశ్వరం, సెప్టెంబర్ 28, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**

మహేశ్వరానికి ఫ్యూచర్ సిటీ మణిహారం గా మారబోతుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నియోజకవర్గం పరిధిలోని మీరా?న్ పేటలో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీలో పాలన భవన్, 330 ఫీట్ల రోడ్డుకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో ఏర్పాటు కాబోయే ఫ్యూచర్ సిటీ కోసం నెలకు మూడుసార్లు పనులను పరిశీలించేందుకు వస్తానని



ఆయన తెలిపారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని సీఎం ప్రశంసించారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ఎనలేని కృషి చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మైనార్టీ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, డిసిసిబి చైర్మన్ సత్తయ్య,జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, బొక్క జంగారెడ్డి, అధికారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నదులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ

**- ప్రో.మణికొండ వేద కుమార్..**

**బషీర్ బాగ్, సెప్టెంబర్ 28 (సామాజిక తెలంగాణ) :**

అంతర్జాతీయ నదుల దినోత్సవం సందర్భంగా ఫోరం ఫర్ ఏ బెటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కొత్త తెలంగాణ చరిత్ర బృందం, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ గవర్నమెంట్ సిటీ కాలేజీ తో పాటుగా ఏడుపాయల దగ్గర మంజీరా నదిని బృంద సభ్యులు వీక్షించి నదితో నడక కార్యక్రమన్ని ఫోరమ్ ఫర్ హైదరాబాద్ అధ్యక్షులు ప్రో.మణికొండ వేద కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రో.మణికొండ వేద కుమార్ మాట్లాడుతూ నదులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదీ అని, నదులు నాగరికతకు మూలమని కాలుష్యానికి దూరంగా నదులను




స్వచ్ఛంగా కాపాడుకొని తర్వాత తరాలకు నదులను అందించాలన్నారు. గొప్ప సంకల్పం తో అంతర్జాతీయ స్థాయిలో దాదాపు 100 దేశాల్లో జరుపుతున్న ఈ నదుల దినోత్సవాన్ని ఈ సంవత్సరానికి మెదక్ జిల్లాలోని ఏడుపాయల వద్ద మంజీరా నది సమక్షంలో జరుపుకుంటున్నామని తెలిపారు. మంజీర నది తీరంలోని కొండల వరుసలు రాక్ ఫార్మేషన్లు గురించి తెలిపారు. మంజీర నది మీద కట్టిన మొదటి ప్రాజెక్ట్ వన దుర్గాప్రాజెక్ట్ అని ఈ ప్రాజెక్ట్ వల్ల ఎంతో మంది రైతులకు వ్యవసాయానికి నీరు అందుతుందని తెలిపారు. గ్రూప్ 1 ఆఫీసర్ కరిపే రాజు గారు మాట్లాడుతూ అంతర్జాతీయ నదుల దినోత్సవం సందర్భంగా మంజీర నది వీక్షణ కార్యక్రమం చేపట్టిన ఫోరం ఫర్ ఏ బెటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మణికొండ వేదకుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యుడు వేణుగోపాల్, ఏం.వెంకటేశ్వర్లు,అంబటి వెంకన్న, ఫోరమ్ ఫర్ ఏ బెటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ ఎం హెచ్ రావు, డా.రమా, డా పద్మ,సుతారావు, వెంకటనారాయణ, నరేందర్ కేటీసీబీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజన్సీ సమస్యలు పట్టని ప్రభుత్వం

**-అధ్వానంగా రహదారులతో అవస్థలు**

**-సమస్యలపై సీపీఐ(ఎం) పాదయాత్ర**

**కారేపల్లి సామాజిక తెలంగాణ ...**

ఏజన్సీ ప్రాంతాలలో సమస్యలు ప్రభుత్వాని పట్టటం లేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర లు విమర్శించారు. మాణిక్యారం ఉమ్మడి గ్రామపంచాయతీలో సమస్యలపై ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. మొట్లగూడెం నుండి మాణిక్యారం వరకు పాదయాత్ర సాగింది. మాణిక్యారం, చింతలపాడు, మొట్లగూడెం, కొత్తగుంపు గ్రామాల్లో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రహదారి, రైల్వే అండర్ బ్రిడ్జిలో నిల్వ నీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు పాదయాత్ర బృందానికి తెలిపారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ మాణిక్యారం%- మొట్లగూడెం గ్రామాల మధ్య ఆరు కిలోమీటర్ల రహదారి అసంపూర్తిగా మిగిలి అవస్థలు పాలు చేస్తుందన్నారు. ఈ రహదారికి ఫారెస్టు అనుమతుల ఆటంకం, బిల్లులు చెల్లింపుల జాప్యం వంటి కారణాలతో నిలిచిపోతూ వస్తుందన్నారు. 15




ఏండ్లుగా ఈ రహదారి పనులు సాగటం లేదన్నారు. ప్రస్తుతం కంకర వేసి బీటీ ఆగి పోయిందన్నారు. రైల్వే శాఖ కారేపల్లి-చీమలపాడు రైల్వే ట్రాక్ చింతలపాడు వద్ద ఉన్న రైల్వే గేటు ను తొలగించి అండర్ బ్రిడ్జీ నిర్మాణం చేసిందన్నారు. ఈ బ్రిడ్జీతో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు మరింత బాధలు తప్పటం లేదన్నారు. వర్షాకాలంలో నిరంతరంగా అండర్ రైల్వే బ్రిడ్జిలో నీరు నిల్వ ఉండి రాక పోకలు సాగటం లేదన్నారు. ప్రయాణికులతో పాటు చేను పనులకు వెళ్లటానికి రైతులు నడుము లోతు నీటిలో నుండి వెళ్ళాల్సి వస్తుందని తెలిపారు. గతంలో అండర్ బ్రినీటిలో పడి బాలుడు మృతి ఘటన ఉందన్నారు. బ్రిడ్జిలో నీరు నిల్వ లేకుండా రైల్వే శాఖ చూడాలన్నారు. ఊట్కూర్-ఎర్రబోడు-గాదెపాడు ఆర్టీసీ బస్ నిలిచివేశారని దానిని పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఏజన్సీలో ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలపై స్పందించి పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం కాకుంటే బాధిత గ్రామాల ప్రజలను సమీకరించి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్ కుమార్, దారావత్ వినోద్, సీపీఐ(ఎం) మండల నాయకులు కే.ఉమావతి, కరపటి సీతారాములు, పోతర్ల నాగేశ్వరరావు, భూక్యా ఈర్యా, గుగులోత్ బాబురావు, వాంకుడోత్ సతీష్, దూడా రాములు, వాంకుడోత్ బాబురావు, భూక్యా నాగేశ్వరరావు, వల్లపు లింగయ్య, రమేష్, రాజమ్మ, వీరమ్మ, సునిత, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి కాలనీలో ముద్దసాని సృజన్ మానస ఆధ్వర్యంలో అన్నదానం




**28 సెప్టెంబర్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**

ఈరోజు స్థానిక పద్మావతి కాలనీలో దుర్గామాత ఏడవ రోజున పురస్కరించుకొని ముద్దసాని సృజన్ మానస ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగండ్ల రవికుమార్ అందే సదానందం అమ్మరాజు రాజేందర్ చారి కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పుల్కల్ మండలం లో రోడ్ల పరిస్థితి అద్వానం.. మారుతున్నాయి

**సామాజిక తెలంగాణ,సెప్టెంబర్ 28, ఆందోల్ ప్రతినిధి**



పుల్కల్ మండలంలోని వివిధ గ్రామాలలో మరి మెయిన్ రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయింది గత సంవత్సరం నుండి మండల ఆఫీసుకు కూతవేటి దూరంలో పుల్కల్ మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు సిసి రోడ్డుగా చేసి కొద్ది దూరం విడిచిపెట్టడం వలన మొత్తం బురద బురదగా చిత్తడి చిత్తడిగా తయారయింది పట్టించుకునే అధికారులు ఇప్పటివరకు లేరు గొంగులూరు గంగోజిపేట మధ్యలో చెరువు కట్ట మెయిన్ రోడ్డు గుంతలు గుంతలుగా తయారు అయింది అలాగే ముద్దాయి పేట్ నుండి పోచారం వెళ్లే మెయిన్ రోడ్ బి ఆర్ ఎస్ మండల ప్రెసిడెంట్ ఇంటి ముందడ నుండి గుంతల మయమే కాక బురద బురద అవడం వలన అటువైపు వెళ్లే ప్రయాణికులు బైకులు ఎంతోమంది -అబురుధ లో పడిపోవడం జరిగింది అయినా మండలంలోని రోడ్డు భవనాల అధికారులు ఇప్పటివరకు పట్టించుకోకపోవడం అధికార పార్టీ నాయకులు ఇప్పటివరకు ప్రపోజల్

# దుర్గమాతకు ప్రత్యేక పూజలు..

మందమర్రి సెప్టెంబర్ 29 (సామాజిక తెలంగాణ): మందమర్రి పట్టణ వ్యాప్తంగా నవరాత్రుల్లో ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం మందమరి



మార్కెట్ ఏరియాలో గల దుర్గామాత అమ్మవారిని మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్ణకుంభంతో ఓదెలకు ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నాని ఆయన తెలిపారు. బస్టాండ్ ఏరియా,రామన్ కాలనీ, అంగడి బజార్,పాల చెట్టు ఏరియాలో దుర్గామాత నవరాత్రుల్లో భాగంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడి మల్ల నర్సింగ్,గుడ్ల రమేష్,దుర్గం నరేష్,మార్కెట్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు విజయ్, ఆంజనేయులు,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మమ్మ ఆశీర్వాదంతో డిఎస్పి ఉద్యోగం

**- ఉద్యోగం సాధించిన గాయత్రి కి శాలువా తో ఘనంగా సన్మానించిన కృష్ణ**

సామాజిక తెలంగాణ సెప్టెంబర్ 28, ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి:-



గాయత్రీ వాళ్ళ అమ్మమ్మ కృషి వలన కష్టపడి చదువుకొని చదువుకొని డి.ఎస్.పి జాబ్ సాధించిన గాయత్రి మాట్లాడుతూ..ం నాకు అమ్మమ్మ కష్టపడి చదివించి వలన నాకు ఈ ఉద్యోగం ఉద్యోగం వచ్చింది. నేను మా అమ్మమ్మను ఎప్పటికీ మర్చిపోలేనని గాయత్రి తెలిపారు, మా అమ్మమ్మ కు రుణపడి ఉంటానని, ఇంతటి గొప్ప ఉద్యోగం సాధించడానికి కారణం మా అమ్మమ్మ అని గాయత్రి తెలిపారు, గాయత్రి స్నేహితుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలీస్ కృష్ణ తన స్నేహితురాలు డి.ఎస్.పి కావడం వలన ఎంతో సంతోషంగా ఉందని పోలీస్ కృష్ణ (అలియాస్ బంకు కృష్ణ) తెలిపారు ఇలాంటి వారికి అమ్మమ్మ లాంటి వారు వెన్నంటూ ఉంటే ఎంతటి కష్టనైనా ఎదుర్కొంటారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఘనంగా పోలీస్ కృష్ణ తెలిపారు, అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలీస్ కృష్ణ స్నేహితురాలు గాయత్రి కి ఘనంగా శాలువా కప్పి సన్మానించారు.

# సింగూరు ప్రాజెక్టుకు పోటెత్తిన వరద నీరు నిన్న కూడల మారుతుంది

**- 9 గేట్ల ద్వారా 75 .721వేల క్యూసెక్కుల నీటినిదిగువకు విడుదల చేస్తున్న ప్రాజెక్టు అధికారులు**

**- ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న ప్రాజెక్టు అధికారులు అధికారులు**



(సామాజిక తెలంగాణ ప్రతినిధి )

పుల్కల్ ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతి పెద్ద ప్లాటినా సింగూరు ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29. 917 కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 16 టీఎంసీల నీరు నిల్వ ఉంది ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు సింగూరు ప్రాజెక్టులోకి ఎగువ భాగం నుండి భారీ ఎత్తున నేటి రావడంతో పాటు అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టు అధికారులు 9 గేట్ల ను రెండు మీటర్ల పైకి ఎత్తి సుమారు.75721 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నామని ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు అంతేకాకుండా దిగువ ప్రాంతంలో ఉన్న మంజీర పరిహార ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రైతు అధికారులు సూచిస్తున్నారు ముఖ్యంగా మత్స్యకారులు గొల్ల కాపరులు రైతులు మాజీల నది వైపు వెళ్ళవద్దని హెచ్చరిస్తున్నారు రైతులు కానీ పశు కాపరులు కానీ గొర్ర కాపరులు కానీ మేకల కాపరులు ఆయా గ్రామాల ప్రజలు రైతులు ప్రజలు కానీ రైతులు కానీ మంజీరా తీరం వైపు వెళ్ళవద్దని ప్రాజెక్టు అధికారులు సూచిస్తున్నారు కావున వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టు దేవో భాగంలో ఉన్న ప్రాజెక్టు దివాభాగంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రైతు అధికారులు సూచిస్తున్నారు

# మాలల రణబేరి మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం సెప్టెంబర్ 28 సామాజిక తెలంగాణ దినపత్రిక

మండలం కేంద్రంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అశ్వాపురం కేంద్రం లో మాలల రణభేరి మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించినారు జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షులు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ నవంబర్ 2న హైదరాబాదులో జరుగుతున్న మాలల రణభేరి మహాసభకు లక్షలాదిగా తరలిరావాలని కోరారు నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు సూచనలకు విరుద్ధముగా 2011 జనాభా లెక్కలతో ఎంపిరికల్ డేటా లేకుండా కులాల వారీగా చేసిన ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని రోస్టర్ పాయింట్ల కేటాయింపును పునర్ సమీక్షించి జీవో 99 ను సవరించి మాలలతో పాటు గ్రూప్ త్రీ లో ఉన్న మరో 25 కులాలకు న్యాయం చేయాలి మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000కోట్ల నిధులను కేటాయించాలని మాలలకు వీరితో పాటు ఉప కులాలకు ప్రభుత్వంన్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రొఫెసర్ మద్దెల శివకుమార్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కొప్పురి నవతన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలువ సంసోన్ జిల్లా సహాయ కార్యదర్శి మేకల భాస్కర్ మండల మాల మహానాడు నాయకులు గుర్రం చెన్నయ్య పసుపులేటి సతీష్ కాలువ చిరంజీవి రాయపూడి రాకేష్ మేకల సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు

# జేక్ కాలనీ బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న కంజర్ల పల్లవి మహేందర్ యాదవ్



సెప్టెంబర్ 28 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)

జేక్ కాలనీ లో ఘనంగా బతుకమ్మ ఉత్సవ సంబరాలు అంబరాన్ని మిన్నంటుతున్నాయి ఒక్కొక్క రోజు ఒక్కొక్క వీధిలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ మల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ప్రభ అనంతరెడ్డి కార్యదర్శి ఎస్ అన్నపూర్ణ పర్యవేక్షణలో బతుకమ్మ ఉత్సవ సంబరాలు అత్యద్భుతంగా నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్కై మాల్ అధినేత కంజర్ల పల్లవి మహేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి బతుకమ్మ ఉత్సవాలను ఆడి పాడారు మహిళలు ఈ వేడుకలలో అధిక సంఖ్యలో పాల్గొనటం విశేషం ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కార్యదర్శి రాజశేఖర్ చందు , కోఆర్డినేటర్ సోమ వెంకట్ మీ మల్లారెడ్డి రేణుమాన భాష ఉత్సవ కమిటీ సభ్యులు లంక హైమావతి కెవి రమణమ్మ పూర్వాని భాగ్యలత కృష్ణకుమారి అమరావతి వాణి కాలనీ ప్రతినిధులు గ్రీన్ సిటీ అధినేత కొండ్రాజు సుబ్బరాజు, అనంతరెడ్డి, విశ్వనాథరాజు, మహేశ్వర్ రెడ్డి, లక్ష్మణ్ , రాజ్ కుమార్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తి కావాలి

## - నేతలు



సామాజిక తెలంగాణ వనపర్తి జిల్లా ప్రతినిధి

దేశ స్వాతంత్రం, సమసమాజ ఆశయం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజల కోసం పనిచేయాలని నేతలు పిలుపునిచ్చారు. వనపర్తి సిపిఐ ఆఫీస్ వద్ద షాహిద్ భగత్ సింగ్ 118 వ జయంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి శివ తదితరులు మాట్లాడారు. 23 ఏళ్ల వయసులో స్వాతంత్రం కోసం భగత్ సింగ్ పోరాడారన్నారు. బ్రిటీష్ పార్లమెంటులో పొగ బాంబులు వేసి స్వాతంత్రం నా జన్మ హక్కు అని నినదించిన అసమాన ధైర్యశాలి భగత్సింగ్ అన్నారు. క్షమాపణ కోరితే ప్రాణం పిచ్చి పెడతామని బ్రిటిషర్లు కోరిన, కుటుంబ సభ్యులు అభ్యర్థించిన ఆయన క్షమాపణ కోరని ఆయన ధైర్యం స్వాతంత్రంపై ఆయన చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు .ఇంక్విలాబ్ జిందాబాద్ అన్న ఆయన నినాదం ఇప్పటికి దేశ ప్రజల గుండెల్లో ధ్వనిస్తూనే ఉందన్నారు. బ్రిటిష్ వాళ్ళను తరిమికొట్టిన ఆయన సమసమాజ ఆశయం నెరవేరలేదని దేశంలో నిరుద్యోగం దారిద్యం పేదరికం ఉన్నాయన్నారు. ప్రజలు ఎన్నో సమస్యలతో బాధపడుతూ ఉన్నారని వాటి పరిష్కారానికి పోరాడాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, గోపాల్, గోపాలకృష్ణ, జయమ్మ శిరీష జయ శ్రీ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు





(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో... లింగాల బాబు)

అనంతరం ఇదే విషయమై మంద పవన్ ను ఆరా తీయగా అవి ఆ వాస్తవాలు... తూటి ప్రభాకర్ రెడ్డి అనే వ్యక్తి గతంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్,పై పోలీస్ అధికారులను మాజీ శాసనసభ్యులను అనేక సార్లు చీటింగ్, బ్లాక్ మెయిల్ చేసినటువంటి సందర్భాలు ఉన్నాయని చెప్పారు.తూటి ప్రభాకర్ రెడ్డి మంద పవన్ కు వ్యక్తిగత డబ్బుల బదిలీలు ఉండగా దీన్ని ఆసరాగా తీసుకొని సిపిఐ లో వర్గపోరు నడుస్తున్న నేపథ్యంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు.వాస్తవికంగా ఇక్కడ జరిగినటువంటి సంఘటన ఏంటంటే కమ్యూనిస్టు పార్టీలో గత సంవత్సరం నుంచి వర్గ పోరు నడుస్తున్నట్లు తెలిసింది.. కమ్యూనిస్టు నిర్మాణానికి వ్యతిరేకంగా క్రమ శిక్షణ ఉల్లంఘన చర్య చేపడుతూ కొంతమందిని పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు చెప్పారు. కొంతమంది వ్యక్తులు ఆ సమాచారాన్ని ఆసరా చేసుకొని మంద పవర్ పై ఆరోపణ చేశారు.గత 34 సంవత్సరాలుగా ఎలాంటి మచ్చ లేకుండా ప్రజా ఉద్యమాల్లో, విద్యార్థి నాయకుడిగా ప్రారంభమై ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తూ తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసినటువంటి మంద పవన్ పైన మచ్చ రావాలని కొంతమంది వ్యక్తులు మంద పవన్ పై ఆరోపణ చేశారు.

# దుర్గమాతకు బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు..



మందమర్రి సెప్టెంబర్ 29 (సామాజిక తెలంగాణ):

మందమర్రి పట్టణ వ్యాప్తంగా నవరాత్రుల్లో ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం మందమరి ఏరియాలో దుర్గామాత అమ్మవారిని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్,మంచిర్యాల బిజెపి అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్, సీనియర్ నాయకులు అందుగుల శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు.అమ్మవారికి బోనాలు సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం రాష్ట్ర యువ నాయకులు ధారా రవి సాగర్ పట్టణంలో దుర్గాదేవి నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారని దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్, అక్కల రమేష్,వెంకటకృష్ణ, వెంకటేశ్వరరావు,డివి దీక్షితులు,జనార్ధన్, రాజేందర్,ఆవుల వినయ్, శ్రీనివాస్,సత్యంబాబు, మంగ,శ్రీలత,రజిత,సంధ్య, ప్రవీణ్,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి బంగారు గొలుసు అపహరణ



మందమర్రి సెప్టెంబర్ 29 (సామాజిక తెలంగాణ)

మృదురాలి రెండు తులాల బంగారు గొలుసు మెడలో నుండి అపహరించిన ఘటన మండలంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పొన్నారం గ్రామానికి చెందిన తోట మల్లమ్మ అనే వృద్ధురాలు ఇంట్లో నిద్రిస్తుండగా కుటుంబ సభ్యులు బతుకమ్మ ఆడుతున్నారు.ఇదే అదనుగా భావించిన గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి వృద్ధురాలు మెడలో నుండి బంగారు గొలుసును ఎత్తుకెళ్లాడు.అప్రమత్తమైన వృద్ధురాలు కేకలు వేయడంతో ఇరుగు పొరుగు వారు వచ్చే సరికి దొంగ పారిపోయాడు.ఈ మేరకు వృద్ధురాలు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ కే శశిధర్ రెడ్డి రామకృష్ణపూర్ ఎస్సై రాజశేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని ఆదారాలు సేకరించారు.

# ప్రజాగర్జన సభకు తరలిన బిఆర్ఎస్ నాయకులు



గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ సెప్టెంబర్ (28):

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ ప్రజా గర్జన సభకు మండలంలోని బిఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో అచ్చంపేటకు బయలుదేరారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లెద్దుల బాలరాజ్ మాట్లాడుతూ ప్రజలు కేటీఆర్ సమావేశానికి స్వచ్ఛందంగా తరలిస్తున్నారని రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం మూటగట్టుకున్న ప్రజా వ్యతిరేకతకు ఇది నిదర్శనం అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయ దుందుభి మోగిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సభకు తరలి వెళ్ళిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మన్యం నాయక్, రాజేష్ గౌడ్, వడ్డేమాన్ రవి, జహంగీర్, నాగరాజు, కాశీనాథ్, మతిన్, సంజీవ్, సత్యనారాయణ, రాములు, శివ, శివకుమార్, మూర్తి, తదితరులు ఉన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చరిత్రాత్మకం.. మండ్ల దేవన్న నాయుడు హర్షం



సామాజిక తెలంగాణ వనపర్తి జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేయడం చరిత్రాత్మక నిర్ణయమని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ కాంగ్రెస్ నాయకులు శనివారం ఒక ప్రటకనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ జీఓ వల్ల వెనుకబడిన తరగతుల ప్రజల కల నెరవేరిందన్నారు. ఈ జీఓ అమలు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి . మంత్రి పొన్నం ప్రభాకర్ , వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రత్యేకత ధన్యవాదాలు తెలుపుతూ వెనుకబడిన వర్గాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించి సమాజంలో సౌభ్రాతృత్వం పెంచటానికి అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు.

# శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ఈ రోజు అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామాన్ని సందర్శించారు.



28 సెప్టెంబర్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

గ్రామంలోని అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పేద మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అందించే లి CMRF ( చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ )లి సహాయ చెక్కులను స్వయంగా అందించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ –"ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలబడటం రాజ్ ఠాకూర్ ప్రధాన ధ్యేయం. ఎవరూ వైద్య చికిత్స కోసం ఇబ్బందులు పడకూడదు. మన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మార్గదర్శకత్వంలో, ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి గ్రామానికి చేరేలా కృషి చేస్తాము" అని పేర్కొన్నారు.చెక్కుల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులు ఎమ్మెల్యే పట్ల, ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి అంతర్గాం మండల కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై మనాలి ఠాకూర్ గారిని సన్మానించి అభినందనలు తెలియజేశారు.గ్రామ ప్రజలు తమ సమస్యలను వివరంగా మనాలి ఠాకూర్ కి తెలియజేయగా, వాటిని తక్షణమే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

# తండ్రి ఆటో డ్రైవర్, తల్లి వ్యవసాయ కూలీ... కొడుకు గ్రూప్1ఉద్యోగి

**– సివిల్స్ సాధించడమే నా లక్ష్యం కంచెపోగు వంశీ కృష్ణ.**

**కల్లూరు (సెప్టెంబర్ 28), సామాజిక తెలంగాణ.** కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించాడు. విద్యకు పేదరికం అడ్డు కాదని, కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవచ్చని నిరూపించి తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపీడీవో పోస్ట్ సాధించారు మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన కంచిపోగు వంశీ కృష్ణ . తండ్రి రాములు ఆటో డ్రైవర్ గా, తల్లి సుశీల వ్యవసాయ కూలిగా పనిచేస్తూ తమ కొడుకుని ఉన్నత స్థానంలో చూడాలని లక్ష్యంతో కష్టాలను లెక్కచేయకుండా ఉన్నత చదువులు చదివించారు. తన తండ్రి ఆశను నిజం చేస్తూ గ్రూప్ వన్ ఫలితాల్లో ఎంపీడీవో పోస్ట్ సాధించి తన తండ్రికి కానుక ఇచ్చాడు .బాల్యం నుండి చదువు



మొత్తం ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ నలుగురికి ఆదర్శంగా నిలిచారు .విద్యాభ్యాసంవిద్య ఒకటి నుండి ఐదు వరకు ఎంపీపీ చెన్నూరు లో 5వ.తరగతి వరకు,6నుండి10వరకు ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాల్వంచ, ఇంటర్మీడియట్ కృష్ణవేణి కాలేజ్, జి బి ఐ ఈ టి (మొయినాబాద్) కాలేజీలో బిటెక్ ,ఇగ్నూ(ఐ జి ఎన్ ఓ యూ)లో రాజకీయ శాస్త్రం లో ఎంఏ, ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్ డి కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్ సి స్టడీ సర్కిల్లో సివిల్ సర్వీస్కు కోచింగ్ తీసుకున్నారు. 2024 యూపీఎస్సీ మెయిన్స్ రాశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 4 ,గ్రూప్ 3 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ సర్వీసులో 930 ర్యాంకు సాధించి ఎంపీడీవో గా సెలెక్ట్ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ నా చదువుకు, పోటీ పరీక్షల్లో నా తల్లిదండ్రులతో పాటు నా సోదరుడు నాగరాజు ప్రోత్సాహం, సహాయం నాకెంతో దోహద పడిందని పేర్కొన్నారు.

## ఆర్ యస్ యాస్ కార్యకర్తల సమక్షంలో దసరా ఉత్సవం



**సామాజిక తెలంగాణ/ గుర్రంపోడు మండలం** ఆర్ యస్ యస్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పాల్వాయి గ్రామంలో గుడిపల్లి గోలి శ్యామ్ మరియు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దసరా ఉత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోని భాగంగా ఆర్ యస్ యస్ 1925 అక్టోబర్ రెండవ తారీఖున ఏర్పడి 2025 అక్టోబర్ రెండవ తారీఖున 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఆనాడు భారతదేశాన్ని ఇతరుల పరిపాలనలో అనిగిమనిగి ఉండడం వల్ల అందరిని ఒకే తాటి పైకి తీసుకురావడానికి ఈ స్వయం సేవ సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. ఆనాటి నుండి ఇప్పుడు ఎక్కడ ఎలాంటి కరువు కాటకాలు వచ్చినా ఆర్ యస్ యస్ సంఘం ద్వారా పలుసేవ కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి యాదగిరి, వెంకటాపురం శ్రీను, కోట్ట నరేష్, తంగేళ్ల నరేష్, గిరి వెంకటేష్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 ఫలితాల్లో సుష్మితకు డిప్యూటీ తహసీల్దార్ పదవి



**సామాజిక తెలంగాణ ప్రతినిధి:–** ప్రభుత్వం వెలువరించిన గ్రూప్ 2 ఫలితాల్లో పాపన్నపేట మండలం అబ్లాపూర్ గ్రామానికి చెందిన బాయికాడి సుష్మిత డిప్యూటీ తహసీల్దార్ పోస్టుకు ఎంపికయ్యారు. కొల్చారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తున్న ఈమె ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్స్ పరీక్షలో సత్తా చాటారు. గతంలో వెలువరించిన ఫలితాల్లో మహిళల విభాగంలో టాపర్ గా నిలవడం విశేషం. ప్రస్తుతం వెలువరించినటువంటి ఫలితాల్లో డిప్యూటీ తాసిల్దార్ గా ఎంపికైనట్లు ఆమె తెలిపారు. తన భర్త కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే నేను ఈ విజయాన్ని సాధించినట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. నిరుపేద ప్రజల సమస్యలు తనకు తెలుసునని వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ స్టార్స్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం సెప్టెంబర్ 28 సామాజిక తెలంగాణ దినపత్రిక**

అశ్వాపురం మండలంలోని హరిఫా అండ్ రోస్నీ వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచితంగా మధుమేహం, రక్తపోటు పరీక్షలు, మరియు ఇతర సాధారణ వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. మదుమేహం, బీపీ ఉన్న వారికి పలు జాగ్రత్తలు సూచించి మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య రక్షణకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ నలగట్ల సత్య ప్రకాష్, డాక్టర్ బి వి సత్యనారాయణ, గుర్రం నాగేశ్వరరావు, హరిఫా అండ్ రోస్నీ వృద్ధాశ్రమ నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు

## సంగారెడ్డి పురపాలక శాఖ ఆధ్వర్యంలో ఘనంగాబతుకమ్మ సంబరాలు



**సామాజిక తెలంగాణ ప్రతినిధి**

సంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో సంగారెడ్డి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా పూలతో బతుకమ్మలను పేర్చి నృత్యాలు చేస్తూ ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తూ సమాజంలో ఐక్యత, స్నేహభావం పెంపొందించే వేదికగా నిలుస్తాయని మహిళా ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలతో సంబరాలను జరుపుకున్నారు.

## సంగారెడ్డి లో ఫోరమ్ ఫర్ బెటర్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి




**సామాజిక తెలంగాణ ప్రతినిధి ప్రేమ్:–** ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి. విప్లవ వీరుడు, స్వాతంత్ర సమరయోధులు, భగత్ సింగ్ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రం లో భగత్ సింగ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే భారత దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా బ్రిటిష్ పాలకూల పై విరోచత పోరాటం చేశారని అయన ధైర్య సాహసాలు, తెగువ బ్రిటిష్ వారి గుండెల్లో దడ పుట్టించాయని అయన పోరాట స్ఫూర్తితో నేటి యువత ఆదర్శం గా తీసుకోని తమ చుట్టూ ఉన్న సమస్య ల మీద పోరాటం చేయాలని అన్నారు. ఈ ట్టి కార్యక్రమం ఫోరమ్ ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్ సహకార్యదర్శి గడ్డం శ్రీకాంత్, పాండురంగం, తాండ్ర రాజు, ఎం ఎస్ న్ గిరి, పోతిరెడ్డిపల్లి యువత శ్రీకాంత్ రెడ్డి, మున్నూరు సతీష్ నితిన్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా నియోజకవర్గ మండల కమిటీలు ఏర్పాటు

**జగిత్యాల జిల్లా బ్యూరో (సామాజిక తెలంగాణ న్యూస్)**

జగిత్యాల జిల్లా నియోజకవర్గ మండల కమిటీల ఏర్పాటుకు తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం సెంట్రల్ కమిటీ ఆమోదించింది. ఆసక్తి గల జర్నలిస్టులు / రిపోర్టర్లు సంప్రదించవలసిన నెంబర్ , పూర్తి వివరాలు 7386863999 వాట్సాప్ చెయ్యగలరు. ధర్మపురి, జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాలలోని అన్ని మండలాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆనం చిన్ని వెంకటేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామక్రిష్ణ, జగిత్యాల జిల్లా ఇంచార్జి: ఏ సంజయ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## లక్ష్మీపల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఇంటిని సందర్శించిన బిజెపి నాయకులు



**సామాజిక తెలంగాణ వనపర్తి జిల్లా ప్రతినిధి**

ఈరోజు చిన్నంబావి మండలంలోని లక్ష్మీ పల్లి గ్రామంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు మేకలశేకర్ యాదవ్ బంధువుల ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధం కావడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ ఆధ్వర్యంలో లక్ష్మీ పల్లి గ్రామానికి చేరుకొని ప్రమాదం జరిగిన కారణాలను తెలుసుకొని కాలిపోయిన ఇంటిని సామాగ్రిని పూర్తిగా పరిశీలించడం జరిగింది. ఇంట్లో బీరువా బీరువాలో ఉన్న డబ్బులు పేపర్లు బట్టలు విలువైన సామాగ్రి పూర్తిగా దగ్ధమైందని అలాగే బయట రూములో కంప్యూటర్ సిస్టం సిపియు టీవీ వంట సామాగ్రి పూర్తిగా దగ్ధమైపోయిన పరిస్థితిని చూసి చలించిపోయారు, వెంటనే చిన్నంబావి తాసిల్దార్ గారికి ఫోన్ చేసి ప్రమాదవశాత్తు కాలిపోయి పూర్తిగా ఆస్తి నష్టం సంభవించి కట్టుబట్టలతో మిగిలిన సంబంధిత ఇంటిని ప్రభుత్వం తరపున వెంటనే పరిశీలించి నష్టం అంచనా వేసి ప్రభుత్వం తరపునుంచి నష్టపరిహారం అందే విధంగా ప్రయత్నం చేయాలని సూచించగా వారు రేపు ఉదయం తాసిల్దార్ కార్యాలయం నుండి బృందాన్ని పంపిస్తామని తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇల్లు ఇంట్లోని వస్తువులు పూర్తి దగ్ధమైనా అభద్రతాభావానికి గురి కావద్దని ధైర్యంతో ఉండాలని భారతీయ జనతా పార్టీ మీకు అండగా ఉంటుందని పార్టీతో పాటు ప్రభుత్వం తరపున మాట్లాడి మీకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఇల్లును పరిశీలించిన వారిలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు ఉన్నారు

## ఘనంగా జోగిపేటలో సద్దుల బతుకమ్మ వేడుకలు



**అందోల్–జోగిపేట ప్రతినిధి ప్రేమ్:**

ఆదివారం అందోలు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. స్థానిక రాజరాజేశ్వర ఆలయం, పోచమ్మ దేవాలయం, ప్రభు మందిరం వద్ద బతుకమ్మలను ఉంచి ఆడబిడ్డలు బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా తిరుగుతూ బతుకమ్మ పాటలతో ఆటలాడడం అందరిని ఆకట్టుకుంది. స్థానిక వ్యవసాయ మార్కెట్ గంజ్ లో ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన బహిరంగ ప్రదేశంలో పట్టణ ప్రజలంతా అక్కడ బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం అందోలు పెద్ద చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మహిళలు ఒకరికొకరు పసుపు, కుంకుమలు, పప్పు ఫలహారాలు పంచుకున్నారు.

## పరిగి పట్టణంలో ఏ టీ ఆమ్ ఏ కమిటీ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యేరామ్మోహన్



**(సామాజిక తెలంగాణ)సెప్టెంబర్ 28,పరిగి**

పట్టణంలో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ) ఏటీ ఆమ్ఏ కమిటీ నూతన భవనాన్ని పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.రైతుల అభివృద్ధికి ఏటీఆమ్ఏ కమిటీ కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ భవనం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,ఆధునిక వ్యవసాయ పద్ధతులు,ప్రభుత్వ పథకాలపై అవగాహన మరింత సులభంగా అందుతుందని చెప్పారు.జిల్లాలోని మొట్టమొదటి ఏటీఆమ్ఏ కమిటీ భవనం పరిగిలో నిర్మించడం గర్వకారణమని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు.అలాగే భూమికి భూసార పరీక్షలు చేయించడం ద్వారా పంట దిగుబడి ఎక్కువగా పెరుగుతుందని రైతులకు సూచించారు.వ్యవసాయ శాఖలో అధునాతన పద్ధతులను రైతులు తప్పనిసరిగా తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో వరి పంట అధికంగా పండబోతుందని అన్నారు.

# ఉప్పొంగి ప్రవహిస్తున్న కృష్ణమ్మ

**ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల**

**జలాశయం నీటిమట్టం 585.80 అడుగులు**

**రిజర్వాయర్ కు ఇన్ ఫ్లో 5,88,580 క్యూసెక్కులు**



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 28సామాజిక తెలంగాణ**

నాగార్జునసాగర్ జలాశయానికి పరుగులు పెడుతున్న కృష్ణమ్మ ఎగువ ప్రాంతాలలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో ఉధృతంగా కృష్ణమ్మ ప్రవహిస్తున్నది ఆదివారం సాయంత్రానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 5,88,580,క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది.ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు 26 రేడియల్ క్రస్ట్ గేట్లను విడుదల చేసి 5,45,884,క్యూసె క్కుల నీటిని విడుదల చేస్తున్నారు.ఇందుల2గేట్లు20అడుగులు,24గేట్లు15 అడుగుల ఎత్తుఎత్తి విడుదల చేస్తున్నారు.జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం585.80 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 299.7430,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా8,529క్యూసెక్కులు,ఎడమ కాల్వనీటివిడుదలనునిలిపివేశారుజలాశయం ప్రధాన జల విద్యుత్ కేంద్రంద్వారా32,967,క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 12,00,క్యూసెక్కులనీరు దిగువకు విడుదలవుతుంది.అదేవిధంగా ప్రాజెక్టు నుంచి అవుట్ ఫ్లో పూర్తిస్థాయిలో 5,88,580,క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది.

# బతుకమ్మ పండగ రోజే ఎన్నికల శిక్షణా...?

**మహిళా ఉద్యోగులు హాజరు కావడం కష్టం**

**జిల్లా కలెక్టర్‌కు జిల్లా పీఆర్‌టీయు మాణయ్య వినతి**



**అందోలు, సెప్టెంబర్ 28, సామాజిక తెలంగాణ ప్రతినిధి:-** సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ తేదీని మార్చాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సమర్పించినట్లు జిల్లా పీఆర్‌టీయు అధ్యక్ష, కార్యదర్శులు ఎ.మాణయ్య, ప్రభులు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సోమవారం తెలంగాణలో మహిళలందరు అతిపెద్దగా జరుపుకొనే సద్దుల బతుకమ్మ పండుగ సంగారెడ్డి జిల్లాతో పాటు గ్రామాల్లో జరగనున్నదని, దసరా సెలవులకుగాను జిల్లాలోని మహిళా ఉపాధ్యాయులు తమ స్వంత గ్రామాలకు చేరుకున్నారన్నారు. రేపు ఊళ్ళలో జరిగే బతుకమ్మ సంబరాలలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొననున్నారని తెలిపారు. 29 వ తేదీన స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికల శిక్షణను నిర్వహించనున్నట్లు అధికారులు ఉత్తర్వులిచ్చారని, . బతుకమ్మ పండుగ ఉండడంవల్ల ఈ శిక్షణకు మహిళా ఉద్యోగులు హాజరు కావడం కష్టసాధ్యమవుతుందన్నారు. మహిళా ఉద్యోగ, ఉపాధ్యాయుల సౌకర్యార్థం 29న జరగబోయే ఎన్నికల శిక్షణ తేదీని మరొక అనుకూలమైన రోజుకు మార్చి వారికి బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకొనుటకు వీలుకల్పించవలసిందిగా కోరినట్లు తెలిపారు.

## ఒకే సారి మూడు ప్రభుత్వ గ్రూప్స్ 2,3,4,ఉద్యోగాలు - సాధించిన చిన్నతాండ్రపాడు వాసి ఎం.జ్యోష్ణ

**ఎం.జ్యోష్ణ చదువుపరంగా ప్రోత్సహించిన - భర్త ఎం.రవి కృషి వెలకట్టలేనిది.**



**జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక)సెప్టెంబర్ 28 :** అయిజ మండలం చిన్నతాండ్రపాడు గ్రామం వాసి ఎం.జ్యోష్ణ భర్త ఎం.రవి అంకిత భావంతో కష్టపడి చదివి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన శుభ సందర్భంగా చిన్న తాండ్ర పాడు గ్రామస్థులు,ఆత్మీయ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.జ్యోష్ణ ఇంటర్ చదివే సమయంలో తల్లి తండ్రి ఇద్దరు యాక్సిడెంట్ లో ఒకే సారి మరణించిన,చెల్లిని తమ్ముడు ని చూసుకుంటూ మ్యారేజ్ చేసుకుని చదువుపై వున్న శ్రద్ధతో ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ఆమె దృఢ సంకల్పానికి నిదర్శనమని అభినందించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడాన్ని పార్టీలకతీతంగా స్వాగతిస్తున్నా!

**-42 శాతం రిజర్వేషన్తో స్థానిక సంస్థల్లో లోకల్ బాడీకి ఎన్నికలకు వెళ్ళడం గొప్ప విషయం**

**-బీసీలకు కల్పించిన రిజర్వేషన్ ను ప్రతి ఒక్కరూ స్వాగతించాలి**

**-బీసీలకు కల్పించిన రిజర్వేషన్ ను జీర్ణించుకోలేని అగ్రవర్ణాలు కోర్టుకు వెళ్ళి అడ్డుకోవడం సమంజసం కాదు**

**-ఎవరు రిజర్వేషన్ ఆపాలని చూసినా భవిష్యత్తులో బహుజనులదే రాజయాధికారం**

**-తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు, ఆల్ ఇండియా బహుజన్ సత్తా అధ్యక్షులు చిలకమర్రి నరసింహ స్పష్టం**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (సామాజిక తెలంగాణ)**

బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్స్ కల్పిస్తూ లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్లడాన్ని స్వాగతిస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు, ఆల్ ఇండియా బహుజన్ సత్తా అధ్యక్షులు చిలకమర్రి నరసింహ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీలకు కల్పించిన రిజర్వేషన్ ను ప్రతి ఒక్కరూ పార్టీల కతీతంగా స్వాగతించాల్సిన అవసరముందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. 52% ఉన్న బీసీలకు కనీసం 42% శాతం రిజర్వేషన్ కల్పించడం గొప్ప విషయమని అదేవిధంగా లోకల్ బాడీలో అంతే శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నందుకు ప్రభుత్వ నిర్ణయాన్ని పార్టీలకతీతంగా ఆయన ప్రత్యేకంగా స్వాగతించి సంతోషం వ్యక్తం చేశారు. 5 శాతం లేని అగ్రవర్ణాల వారికి ఎలాంటి పోరాటాలు లేకుండా ఎలాంటి డిమాండ్ లేకుండానే ఈ డబ్ల్యూ ఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్ కల్పించడం కూడా దారుణమని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత 78 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా 52 శాతం ఉన్న బీసీల యొక్క రాజకీయ ఎదుగుదలను అడ్డుకొని లబ్ధి పొందిన అగ్రవర్ణాల వాళ్లు కనీసం ఇప్పుడైనా బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తే తట్టుకోలేకుండా కోర్టుకు వెళ్లడాన్ని అన్ని పార్టీలు ఖండించాల్సినటువంటి అవసరం ఉందని స్పష్టం చేశారు. వెంటనే కోర్టులకు పోయిన అగ్రవర్ణాలు అని చెప్పుకునే వారు తాము సద్బుద్ధి తెచ్చుకొని కోర్టులో వేసిన తమ యొక్క పిటిషన్ వాపస్ తీసుకుంటారని అభిప్రాయ పడ్డారు. 42 శాతం రిజర్వేషన్లతో బీసీలు స్థానిక సంస్థల్లో గెలిస్తే గ్రామాలలో అగ్రవర్ణాల వాళ్లు తమ ఆటలు ఇక గ్రామాలలో సాగవని కోర్టుకు వెళ్ళి ఇలాంటి అడ్డుకునే దుస్సాహసాలు చేస్తున్నారని విమర్శించారు. వారి యొక్క రాజకీయ భవిష్యత్తు అఘమ్య గోచరంగా మారుతుందని భావించి గ్రామాలలో తమ పట్టును కోల్పోతామని భయంతో బీసీలు రాజకీయంగా ఎదగడం ఇష్టం లేని అగ్రవర్ణాలు ఓర్వలేని పనులు చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. బీసీల యొక్క నాయకత్వాన్ని చీల్చే కుట్ర చేస్తున్నారని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క రాజ్యాంగా స్ఫూర్తితో బహుజనులు ఎంతో చైతన్యం చెందారని ఎక్కడ ఏ శక్తి వారిని ఆపదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎవరు ఎంతో ఎంత జనాభా వారికి అంత సంఖ్యలో రాజకీయాల్లో అలాగే ప్రభుత్వ ఉద్యోగాల్లో అదేవిధంగా ప్రమోషన్ లో భవిష్యత్తులో బీసీలకు ఎస్సీలకు ఎస్టీలకు దేశవ్యాప్తంగా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించక తప్పదని అన్నారు. కచ్చితంగా రాబోయే రోజుల్లో బహుజనులే రాజ్యాధికారంలోకి వచ్చి భారతదేశాన్ని అన్ని రంగాల్లో ఆధిపత్యం వహించడం ఇక ఎంతో దూరంలో లేదని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జోగిపేటలో ఘనంగా బతుకమ్మ పండగ

**- వేడుకల్లో వేలాది మంది మహిళలు**

**అందోలు పెద్ద చెరువులో నిమజ్జనం, పర్యవేక్షించిన కమిషనర్, ఎస్ఐ**

**అందోలు, సెప్టెంబర్ 28, సామజిక తెలంగాణ : -** తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఆదివారం జోగిపేట పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. బతుకమ్మ పండుగను జోగిపేటలో అష్టమి కంటే ముందు రోజు సద్దుల బతుకమ్మను నిర్వహించడం ఆనావాయితీగా వస్తుంది. ఉదయం నుంచి పట్టణంలో ప్రండుగ వాతావరణం నెలకొంది. రంగు రంగుల పూలను తీసుకొచ్చి పెద్ద సైజుల్లో అకట్టుకునే విధంగా బతుకమ్మలను తయారు చేశారు. గునుగు, తంగేడి, బంతి, చామంతి పువ్వులతో బతుకమ్మలను పేర్చారు. జోగిపేట మార్కెట్ యార్డు ప్రాంగణంలో మున్సిపల్ అధికారులు



మహిళలు బతుకమ్మ ఆటలు ఆడేందుకు భారీగా ఏర్పాట్లు చేశారు. సాయంత్రం వేళలో ఇంటి ముందు బతుకమ్మలను మహిళలు బతుకమ్మ పాటలతో...ఆటలు ఆడారు. అనంతరం మార్కెట్ యార్డు ప్రాంగణంలో బతుకమ్మలను ఉంచి మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ, డీజే పాటలకు అనుగుణంగా మహిళలు ఆటలు ఆడారు. వేద పండితులతో బతుకమ్మలకు పూజలు నిర్వహించి, అందోలు పెద్ద చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలను తెలియజేసుకున్నారు. నిమజ్జనం చేసేందుకు వచ్చిన వారికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.

**అందోలు పెద్ద చెరువులో నిమజ్జనం**

మహిళలకు ఇష్టమైన పండగల్లో ముఖ్యమైనది బతుకమ్మ పండగ. 3,4 రోజుల నుంచి రంగు, రంగుల, రక రకాల పువ్వులను సేకరించి బతుకమ్మను పేరుస్తారు. దేవాలయాల వద్ద, కూడళ్ల వద్ద పెట్టి మహిళలంతా పాటలు పాడుతూ ఆడతారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేస్తారు.జోగిపేట మహిళలు అందోలు చెరువులో నిమజ్జనం చేస్తారు. అయితే నీరు ఎక్కువగా ఉండడంతో మహిళలు, కుటుంబ సభ్యులు స్వంతంగా నిమజ్జనం చేసే ఛాన్స్ లేకుండా పోయింది. బారికేడ్లను ఏర్పాటు చేశారు. బతుకమ్మలను గజ ఈత గాళ్ళు నిమజ్జనం చేసేలా ఏర్పాటు చేసినట్లు కమిషనర్ రవీందర్ తెలిపారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ



**సామాజిక తెలంగాణ సెప్టెంబర్ 28 వరంగల్ ప్రతినిధి మోమిన్**

భద్రకాళీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలలో ఏడవ రోజు భవాని మాతగా అలంకరించిన భద్రకాళి అమ్మవారిని సాయంకాలం దేవాదాయ ధర్మాదాయ శాఖ మతి కొండా సురేఖ దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి కి దేవాలయ చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోత్కూరు మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, మూగ శ్రీనివాసరావు ఈవో రామల సునీత అర్చకులు శ్రీ భద్రకాళి శేష పూర్ణకుంభం మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో మంత్రి శ్రీమతి కొండా సురేఖ కి అర్చకులు వేద పండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం దేవాలయంలో నిర్వహింపబడుతున్న సాంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారులను అభినందించారు.

## బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు

**సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరి కృష్ణ "**



**(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో... లింగాల బాబు)**

- పూలనే పూజించే పండుగలలో...గొప్ప పండుగ, బతుకమ్మ పండుగ
- దేవుడిని పూజించే పూలనే...పూజించే గొప్ప పవిత్రమైన పండుగ, బతుకమ్మ పండగ...బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ... అక్క,చెల్లెలు, అమ్మలు ఆట పాటతో అందరూ కలిసిమెలిసి బతుకమ్మలను ఒకచోటకు చేర్చి ఉయ్యాల పాటలతో సంతోషంగా జరుపుకోవాలి... పూజల హరికృష్ణ ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జమలాయే చందమామ అంటూ... బతుకమ్మ పండుగను ఎంతో ఘనంగా జరుపుకోవాలి.పూజల హరికృష్ణ మాట్లాడుతూ...సిద్దిపేట పట్టణ ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.సిద్దిపేట అందరూ ఆయురారోగ్యాలతో సుఖ,సంతోషాలతో బతుకమ్మ, దసరా పండుగలను సంతోషంగా జరుపుకోవాలని పూజల హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప నగరంగ తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి

**కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట్ లో భారత్ ఫ్యూచర్ సిటీలో ముఖ్యమంత్రి శంకుస్థాపన**

**నా కోసమో, నా కుటుంబం కోసమో కాదు భవిష్యత్ తరాల కోసం చేపట్టిన కార్యం**

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (సామాజిక తెలంగాణ)

ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప నగరంగ తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అందుకు మీ అందరి సహకారం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట్ లో భారత్ ఫ్యూచర్ సిటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మంచి సంకల్పంతో తలపెట్టిన ఈ భారత్ ఫ్యూచర్ సిటీ ప్రారంభోత్సవానికి వరుణదేవుడు కూడా సహకరించాడాని అన్నారు. చాలా మంది కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారు. నోటికొచ్చింది మాట్లాడుతున్నారు. ఇక్కడ నాకేదో భూములు ఉన్నాయని అందుకే ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఇది నా కోసమో, నా కుటుంబం కోసమో కాదు భవిష్యత్ తరాల భవిష్యత్తు కోసం చేపట్టిన కార్యం అన్నారు. ఆనాడు కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశారు. నిజాం కాలంలో సికింద్రాబాద్ ను అభివృద్ధి చేశారు. ఆ తరువాత ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ అభివృద్ధి జరిగిందని తెలిపారు. గతం నుంచి మనం నేర్చుకోవలసింది ఎంతో ఉంది.

మన భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీని నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని, ప్రపంచ నగరాలు భారత్ ఫ్యూచర్ సిటీ గురించి చర్చించుకునేలా నగరాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఒక గొప్ప నగరాన్ని నిర్మించడానికి ఉండాల్సిన అర్హతలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీకి ఉన్నాయని, దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీ పట్నం గ్రీన్ ఫీల్డ్ హైవేలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయబోతున్నామని, రాబోయే పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ భారత్ ఫ్యూచర్ సిటీలో ఉండాలన్నదే మా లక్ష్యం అని తెలిపారు. ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోందని ఇందుకు మీ అందరి సహకారం ఉండాలి.. చిన్నచిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుందామన్నారు.

ప్రభుత్వం ఉదారంగా మిమ్మల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని, నేను కూర్చుని మీ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నా, రాజకీయ పార్టీల ఉచ్చులో పడి కోర్టులకు వెళ్లి నష్టపోవద్దని, తక్షణమే మీ సమస్యలను పరిష్కరించాలని మా అధికారులను ఆదేశిస్తున్నఅందరికీ న్యాయం చేయాలనేదే మా ప్రయత్నం అన్నారు. డిసెంబర్ నెలలో ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ భవనం,స్కిల్ యూనివర్సిటీని పూర్తి చేస్తాం. అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తామని, ప్రపంచంలో ఎవరు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చుని మాట్లాడుతానని, ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తానని,సింగరేణి కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఇక్కడ పది ఎకరాలు కేటాయించాలని భట్టి, శ్రీధర్ బాబు కు సూచన చేస్తున్నానని,2026 డిసెంబర్ లోగా ఆ కార్యాలయ నిర్మాణం పూర్తి చేసుకునేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ దిగ్గజ కంపెనీలు తెలంగాణవైపుచూసేలా ప్రపంచంలోని ఇతర నగరాలకు రోల్ మోడల్ గా నిలిచేలా భారత్ ఫ్యూచర్ సిటి ని అభివృద్ధి చేయాలన్నదే మా ప్రభుత్వ సంకల్పమని. ఇప్పుడు ప్రణాళికా బద్ధమైన నగరం అనగానే అందరికీ చండీఘర్ గుర్తుకొస్తుందని, రాబోయే రోజుల్లో ప్రణాళికాబద్ధమైన నగరం అంటే భారత్ ఫ్యూచర్ సిటీ గుర్తుకొస్తుందని అన్నారు.

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ లివ్-లెర్న్ - వర్క్-ప్లే అనే కాన్సెప్ట్ తో పరిశ్రమలు, ఆసుపత్రులు, పాఠశాలలు, షాపింగ్ మాల్స్ అన్ని ఒకే చోట ఉండేలా అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ నగరాన్ని అభివృద్ధి చేయబోతున్నాం. భావి తరాల కోసం, మన బిడ్డల కోసం, వారి బంగారు భవిష్యత్తు కోసం ఈ రోజు మనందరం కలిసి వేస్తున్న పునాదే ఈ భారత్ ఫ్యూచర్ సిటీ అని తెలిపారు. ఇది 'నెట్ జీరో కార్బన్ సిటీ'. ఇక్కడ పచ్చదనం ఉంటుంది, కాలుష్యం ఉండదు. పరిశ్రమలు వస్తాయి, కానీ పర్యావరణానికి ఎలాంటి హాని జరగదు. రేపటి తరాల కోసం తెలంగాణ కోసం చిత్తశుద్ధితో నిరంతరం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వంతో కలిసి నడవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుతున్నా. భారత్ ఫ్యూచర్ సిటి నిర్మాణంలో పాలు పంచుకుని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మన్, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి, టీయుఎఫ్ ఐ సీ ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్పర్సన్ నిర్మల,ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమీషనర్ కె.శశాంక, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, సంబంధిత అధికారులు, వివిధ సంస్థల ఛైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

## శోకసంద్రంలో సాహితీ లోకం.. రచయిత కొంపల్లి వెంకట్‌గౌడ్ కన్నుమూత

**- తెలంగాణ సాహితీ లోకం తీవ్ర విషాదంలో మునిగిపోయింది**



సామాజిక తెలంగాణ ప్రతినిధి

గాంధీ వైద్య కళాశాలకు వెంకట్ గౌడ్ పార్థివదేహం వెంకట్‌గౌడ్‌ను స్ఫూర్తి.... అవయవదానానికి ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ఇందిర, సికింద్రాబాద్‌లోని గాంధీ వైద్య కళాశాలకు ప్రముఖ కవి, రచయిత కొంపల్లి వెంకట్ గౌడ్ (52) పార్థివదేహాన్ని అప్పగించారు. వెంకట్ గౌడ్ గతంలో ఇచ్చిన అంగీకార పత్రం మేరకు ఆయన కండ్లను ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యులు సేకరించారు. ఆయన పార్థివదేహానికి ఎంబామింగ్ చేశాక, వైద్య విద్యార్థులు తమ వైద్య పరిశోధనలకు వినియోగిస్తారని గాంధీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ఇందిర, అనాటమీ విభాగం హెచ్ఓడీ డాక్టర్ సుధారాణి, ప్రొఫెసర్ డి.సుధాకర్ బాబు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు లేఖ అందజేసి, పార్థివదేహాన్ని అనాటమీ విభాగానికి తరలించారు. ఉన్నతమైన లక్ష్యంతో వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం పార్థివదేహాన్ని అప్పగించి, అందరికి ఆదర్శంగా నిలిచిన కవి, రచయిత కొంపల్లి వెంకట్ గౌడ్ కుటుంబ సభ్యులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ఇందిర ధన్యవాదాలు తెలిపారు. తాను మరణిస్తూ కూడా ఇతరులకు జీవితాన్ని ప్రసాదించిన వెంకట్‌గౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకొని యువత అవయవదానానికి ముందుకు రావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించిన - మల్దకల్ దామవారి ముద్దుబిడ్డ



జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక)సెప్టెంబర్ 28 :

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ విడుదల చేసిన గ్రూప్ -2 ఫలితాలలో మల్దకల్ మండల కేంద్రానికి చెందిన దామ నందకుమార్ తండ్రి ధామ వెంకటేష్ తల్లి పద్మావతి సెక్రటేరియట్లో ఏఎస్ఓ గా కొలువు సాధించడం తో కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు. విద్యాభ్యాసం ఈయన వ్యవసాయ కుటుంబానికి చెందిన వెంకటేష్,పద్మావతి మొదటి సంతానం. ఈయన 1 తరగతి నుండి 4వరకు మల్దకల్,5 నుండి 10 వరకు నాగార్జునసాగర్ గురుకుల, ఇంటర్ మహబూబ్నగర్, ఇంజనీరింగ్ హైదరాబాద్ లో ఉన్నత చదువులు చదవడం జరిగింది. అలాగే గ్రూప్ -2 ,గ్రూప్-3& గ్రూప్-4, మొత్తం 3 ఉద్యోగాలు అతి చిన్న వయస్సులో సాధించడం జరిగింది. అతి చిన్న వయసులో మూడు ఉద్యోగాలు సాధించిన నందకుమార్ ఇంకా భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు సాధించాలని మల్దకల్ గ్రామ ప్రజలు,పద్మశాలి కుల బాంధవులు ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# ఫ్యూచర్ సిటీ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న పామెన జ్యోతి భీమ్ భరత్

**- జ్యోతి భీమ్ భరత్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసిన జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (సామాజిక తెలంగాణ)

ఫ్యూచర్ సిటీ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరులో జరిగింది.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకు స్థాపన చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగుపరచడం ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు రావిర్యాల టాటా ఇంటర్ చేంజ్ నుండి ప్రతిపాదిత ప్రాంతీయ రింగ్ రోడ్డు ఆమన్ గల్ వరకు గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు,



ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవన నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పామెన జ్యోతీ భీమ్ భరత్ పాల్గొన్నారు. పామెన జ్యోతీ భీమ్ భరత్ తో పాటుగా జిల్లా నలుమూల నుండి మహిళా



కాంగ్రెస్ నాయకురాళ్లు పెద్ద ఎత్తున ముఖ్యంత్రి కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా బడంగ్ పెట్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి , మహేశ్వరం నియోజక వర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భగత్ సింగ్ మతోన్మాదాన్ని వ్యతిరేకిరించాడు : సిపిఐ పార్టీ



సంగారెడ్డి జిల్లా 28, సెప్టెంబర్ ( సామాజిక తెలంగాణ ).

భారతదేశం ముద్దుబిడ్డ, చైతన్యానికి మారు పేరు యువకుల ఆరాధ్యం షహీద్ భరత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా నేడు భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సదాశివపేట స్థానిక కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎంఆర్ రెహమాన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ సంయుక్తంగా మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రోద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమం జరుగుతున్న సందర్భంలో కేవలం కాంగ్రెస్ వారే ఉద్యమంలో ఉండటం వల్ల రాదని విద్యార్థులు, యువకులు కూడా ఉద్యమంలో పాల్గొనాలని కమ్యూనిస్టులు పిలుపునిచ్చాక యువత పెద్ద ఎత్తున పాల్గొనక అప్పటికే రష్యా సోషలిస్టు రాజ్య ప్రభావంతో ఆజాద్ స్థాపించిన హిందుస్థాన్ రెవల్యూషనరీ పార్టీలో సోషలిస్టు పేరును భగత్ సింగ్ చేర్చారని, ఆ విధంగా తన లక్ష్యం సోషలిస్టు రాజ్య స్థాపనే అని ప్రకటించాడని అన్నారు. చివరిగా మరణించే సమయంలో కూడా లెనిన్ రాసిన పుస్తకం చివరలో ఉంది దాన్ని పూర్తి చేయడం నా చివరి కోరికగా కోరాడని, ఆ విధంగా భగత్ సింగ్ కమ్యూనిజం ఇచ్చిన స్ఫూర్తితోనే ఒక విప్లవకురుడిగా తయారయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ పూలమ్మ, దేవి, గౌతమ్, గౌస్, బి. పాషా ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

**-కలెక్టర్ పమేలా సత్పతి**



(కరీంనగర్ జిల్లా సామజిక తెలంగాణ ప్రతినిధి)సెప్టెంబర్-28

జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందనే వాతావరణ శాఖ సూచనలు, జిల్లాలోని పలు చోట్ల సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్న సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణికి రావద్దని సూచించారు. ప్రజలు గమనించి,దూర ప్రాంతాల నుంచి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడకుండా సహకరించాలని కలెక్టర్ కోరారు.

## భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



కరీంనగర్, (సామాజిక తెలంగాణ)

భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని భగత్ నగర్ చౌరస్తాలోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, స్థానిక శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ "భగత్ సింగ్ దేశభక్తికి, త్యాగానికి ప్రతీక. 23 ఏళ్ల వయసులో బ్రిటిష్ అధికారులకు వ్యతిరేకంగా పోరాడి ఉరి తీయబడ్డా, ఆయన ఆశయాలు చంపలేకపోయారు. 'ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదంతో యువతలో జాగృతి కలిగించిన విప్లవ యోధుడు" అని కొనియాడారు .కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, నాంపల్లి శ్రీనివాస్, అడిచర్ల రాజు, గుంజేటి శివ, గాయత్రీ దేవి తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## పేమెంట్ చేస్తే గోల్డ్ కాయిన్స్! స్కీమ్ అదిరిందిగా! మీరు ట్రై చేయండి!




పండుగ సీజన్ లో కంపెనీలు కొత్తకొత్త ఆఫర్లు ప్రకటిస్తుంటాయి. ఇందులో భాగంగానే డిజిటల్ పేమెంట్స్ యాప్ పేటీయం ఒక అదిరిపోయే ఆఫర్ ప్రకటించింది. అదే గోల్డ్ రివార్డ్స్ స్కీమ్. పేటీయం నుంచి డిజిటల్ పేమెంట్స్, కార్డు పేమెంట్స్.. ఇలా ఎలాంటి ట్రాన్సాక్షన్ చేసినా.. వారు గోల్డ్ కాయిన్ రివార్డ్స్ పొందేలా ఓ కొత్త ఆఫర్ ను తీసుకొచ్చింది. ఇదెలా ఉంటుందంటే..

**గోల్డ్ రివార్డ్స్..**

పేటియం యూజర్లు.. పేటియం ద్వారా చేసే ప్రతీ ఆన్ లైన్ ట్రాన్సాక్షన్ పై డిజిటల్ గోల్డ్ కాయిన్స్ పేరిట రివార్డ్స్ పొందొచ్చు. వీటిని తర్వాత బంగారంపై పెట్టుబడిగా మార్చుకోవచ్చు. సాధారణంగా రివార్డ్స్ అనేవి క్యాష్‌బ్యాక్ లేదా కూపన్స్ రూపంలో ఉంటాయి. అయితే పేటియం దీనికి భిన్నంగా గోల్డ్ కాయిన్ రివార్డ్స్ ను తీసుకొచ్చింది. ప్రతి 100 గోల్డ్ కాయిన్స్ కు.. ఒక రూపాయి విలువైన 24 క్యారెట్ డిజిటల్ గోల్డ్ ను సొంతం చేసుకునేలా ఈ స్కీమ్ ను రూపొందించింది.

**ప్రతీ ట్రాన్సాక్షన్‌పై..**

పేటియం యూజర్లు పేటియం యాప్ వాడి యూపీఐ పేమెంట్ చేసినా.. ఆన్‌లైన్ షాపింగ్ పేమెంట్ కు పేటియం వాడినా.. అలాగే క్యాష్ ట్రాన్స్‌ఫర్, రీఛార్జ్, బిల్ పేమెంట్స్, డెబిట్ కార్డ్స్, క్రెడిట్ కార్డ్స్, నెట్ బ్యాంకింగ్.. ఇలా అన్నింటిపై ట్రాన్సాక్షన్ విలువలో ఒక శాతం.. బంగారు నాణెంగా మారుతుంది. అలా 100 బంగారు నాణేల్ని సంపాదిస్తే.. అది ఒక రూపాయికి విలువైన 24 క్యారెట్ ప్యూర్ పేటీఎం డిజిటల్ గోల్డ్ కు సమానం అవుతుంది. అయితే ఇది చాలా తక్కువ మొత్తమే అయినా.. మీరు పొందే క్యాష్ బ్యాక్ మీకు నేరుగా కాకుండా పెట్టుబడిగా మారుతుంది. ఇదే ఈ స్కీమ్ లో ఉన్న ప్రత్యేకత.

## స్థిరంగా బంగారం ధరలు.. బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది . డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 28న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 15, 480కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 05, 850కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 15, 630కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 06, 000కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 15, 480కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 05, 850కి చేరింది వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం (




దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

విజయవాడలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

ఢిల్లీలో రూ. 1, 15, 630, రూ. 1, 06, 000

ముంబైలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

వడోదరలో రూ. 1, 15, 530, రూ. 1, 05, 900

కోల్‌కతాలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

చెన్నైలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

బెంగళూరులో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

కేరళలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

పుణెలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)

హైదరాబాద్‌లో రూ. 1, 59, 000

విజయవాడలో రూ. 1, 59, 000

ఢిల్లీలో రూ. 1, 49, 000

చెన్నైలో రూ. 1, 59, 000

కోల్‌కతాలో రూ. 1, 49, 000

కేరళలో రూ. 1, 59, 000

ముంబైలో రూ. 1, 49, 000

బెంగళూరులో రూ. 1, 49, 000

వడోదరలో రూ. 1, 49, 000

అహ్మదాబాద్‌లో రూ. 1, 49, 000

## అతిపెద్ద డిస్కౌంట్.. టాటా కార్లపై రూ. 2 లక్షల వరకు తగ్గింపు!

దేశంలో కొత్త GST 2.0 రేట్లను ప్రవేశపెట్టడంతో ఆటోమొబైల్ మార్కెట్ పునరుజ్జీవనాన్ని చూసింది. GST రేట్లు, పండుగ సీజన్ ఆఫర్ల తగ్గింపులో భాగంగా టాటా మోటార్స్ తన మొత్తం కార్ల శ్రేణిపై ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించింది. మోడళ్లను బట్టి వినియోగదారులు రూ. 2 లక్షల వరకు ప్రయోజనాలను పొందవచ్చు. ఈ ఆఫర్ సెప్టెంబర్ 30, 2025 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. సెప్టెంబర్ 22 నుండి జీఎస్టీ రేట్లలో మార్పు అమలులోకి రావడంతో, దేశంలోని ఆటో డీలర్‌షిప్‌లు మరింత రద్దీగా మారాయి. ఆన్‌లైన్ బుకింగ్‌లలో కూడా పెద్ద పెరుగుదల కనిపించింది. చిన్న కార్లు అతిపెద్ద ధర తగ్గింపులను చూశాయి. ఇది చిన్న, మధ్యస్థ కార్ల విభాగాలలో వినియోగదారుల ఆసక్తిని గణనీయంగా పెంచింది. టాటా బెస్ట్ సెల్లింగ్ SUV అయిన నెక్సాన్ ఈ ప్రయోజనాలను ఎక్కువగా పొందుతుంది. జీఎస్టీ మినహాయింపు, పండుగ




డిస్కౌంట్లను జోడించిన తర్వాత నెక్సాన్ ధర రూ. 1.55 లక్షల వరకు తగ్గించింది. దీనికి అదనంగా కంపెనీ రూ. 45,000 పండుగ ప్రయోజనాలను కూడా అందిస్తోంది. అందుకే ఈ నెలలో నెక్సాన్ కొనుగోలు చేసే వారు మొత్తం రూ. 2 లక్షల వరకు ఆదా చేయవచ్చు.

# స్పోర్ట్స్

## లిటన్ దాస్‌కు విశ్రాంతి.. బంగ్లాదేశ్ టీ20 స్క్వాడ్‌లో సౌమ్యా సర్కార్..!

పదిహేడ్ సీజన్ ఆసియా కప్‌లో ఫైనల్ ఆడే అవకాశాన్ని చేజార్చుకున్న బంగ్లాదేశ్ మరో సిరీస్‌కు రెడీ అవుతోంది. సూపర్ 4 చివరి పోరులో చేజేతులా ఓడిన బంగ్లా పొట్టి సిరీస్‌లో అఫ్గనిస్థాన్ తో తలపడుంది. అయితే.. ఈ సిరీస్‌కు కెప్టెన్ లిటన్ దాస్ దూరమయ్యాడు. గాయం నుంచి కోలుకోని కారణంగా జకీర్ అలీ సారథిగా ఎంపికయ్యాడు. ఆదివారం 15 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు సెలెక్టర్లు. ఆసియా కప్ స్క్వాడ్‌తోనే బంగ్లాదేశ్ అఫ్గనిస్థాన్‌తో మూడు మ్యాచ్‌ల పొట్టి సిరీస్ ఆడనుంది. మెగా టోర్నీలో శ్రీలంక, అఫ్గనిస్థాన్‌ను ఓడించడంతో అదే బృందాన్ని కొనసాగించాలని సెలెక్టర్లు భావించారు. అయితే.. సారథి లిటన్ దాస్ కోలుకోనందున అతడి స్థానంలో అనుభవజ్ఞుడైన సౌమ్యా సర్కార్‌ను తీసుకున్నారు సెలెక్టర్లు. అక్టోబర్ 2 షార్జా వేదికగా బంగ్లా, కాబులీ టీమ్ మధ్య తొలి మ్యాచ్ జరుగనుంది. అక్టోబర్ 3న రెండో టీ20, అక్టోబర్ 5వ తేదీన మూడో 20 నిర్వహించనున్నారు. గాయం కారణంగా లిటన్ దాస్ ఆసియా కప్ చివరి రెండు మ్యాచ్‌లకు




దూరమయ్యాడు. ఎంఆర్ఐ స్కాన్ తీయగా అతడి పొత్తికడుపు కండరాల్లో ఒకటి తీవ్రంగా దెబ్బతిన్నదని వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం లిటన్ కోలుకునే దశలో ఉన్నాడు. బంగ్లాదేశ్ బోర్డు వైద్య బృందం అతడి ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. సో.. అతడు అఫ్గనిస్థాన్‌తో సిరీస్‌కు దూరమయ్యాడు అని ఫిజియో బైదుల్ ఇస్లాం ఖాన్ వెల్లడించాడు.

**బంగ్లాదేశ్ స్క్వాడ్ :** జకీర్ అలీ(కెప్టెన్), తంజిద్ హసన్, పర్వేజ్ హొసేన్, సైఫ్ హసన్, తౌహిద్ హ్రిదయ్, షమీమ్ హొసేన్, సౌమ్యా సర్కార్, నురుల్ హసన్, రిషద్ హొసేన్, మెహిదీ హసన్, నసుమ్ అహ్మద్, తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్, ముస్తాఫిజుర్, షోరిఫుల్ ఇస్లాం, మొహమ్మద్ సైఫుద్దీన్.

## కామెంటరీ బాక్స్‌లోనూ మహిళలే.. మిథాలీ, అంజుమ్ చోప్రాకు ఛాన్స్

మహిళల వన్డే ప్రపంచ కప్ పోటీలకు కౌంట్‌డౌన్ మొదలైంది. మరో రెండు రోజుల్లో అహ్మదాబాద్ స్టేడియం వేదికగా మెగా టోర్నీ ప్రారంభం కానుంది. మహిళా సాధికారితను చాటేలా ఈ ప్రపంచకప్‌ను నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి భావిస్తోంది. అందుకే.. ఇప్పటికే పూర్తిగా మహిళా అంపైర్లు, రిఫరీలతో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. ఇప్పుడు కామెంటటేర్స్‌గానూ అతివలకే పెద్ద పీట వేసింది ఐసీసీ. భారత వెటరన్ మిథాలీ రాజ్‌తో పాటు పలువురు మాజీ క్రికెటర్లు తమదైన వ్యాఖ్యానంతో అభిమానులను అలరించనున్నారు. భారత్, శ్రీలంక ఆతిథ్యమిస్తున్న వరల్డ్ కప్ పోటీలతో మహిళా క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలపెట్టింది ఐసీసీ. విజేతలకు ఇచ్చే ప్రైజ్‌మనీని భారీగా పెంచడమే కాకుండా పూర్తిగా మహిళా బృందంతో కూడిన



అంపైర్లు, రిఫరీలను ఎంపికచేసింది. ఇక కామెంటరీ బాక్స్‌లోనూ మహిళలకే అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఈసారి మెగా టోర్నీ మ్యాచ్‌ల సందర్భంగా మాజీ క్రికెటర్లు తమదైన విశ్లేషణతో సందడి చేయనున్నారు. ఇందులో టీమిండియా మాజీలు మిథాలీ రాజ్, సనా మిర్, అంజుమ్ చోప్రా లకు చోటు దక్కింది. వరల్డ్ కప్ విజేతలైన మెల్ జోన్స్, ఇషా గుహ, స్టాసీ అన్ కింగ్, జులియా ప్రైస్‌కూడా కామెంటరీ ప్యానెల్‌లో ఉన్నారు. స్వదేశంలో వరల్డ్ కప్ మ్యాచ్‌లను వీక్షించడం నిజంగా గొప్ప అనుభూతి. ప్రపంచ క్రికెట్లో ఇదొక వేడుక మాత్రమే కాదు భావితరం అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలిచే టోర్నీ. మాజీ క్రికెటర్‌గా ప్రపంచ కప్‌లో భాగం కావడంచాలా సంతోషంగా ఉంది. కామెంటరీ బాక్స్ నుంచి ఆటకు సంబంధించిన అప్‌డేట్స్ పంచుకునేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా' అని మిథాలీ వెల్లడించింది. ప్రపంచ కప్ కామెంటేటర్స్ బృందంలోకి వరల్డ్ కప్ హీరోలను తీసుకుంది ఐసీసీ. వీళ్లలో దినేశ్ కార్తిక్, అరోన్ ఫించ్, కార్లోస్ బ్రాత్‌వైట్ వంటి పలువురు దిగ్గజ ఆటగాళ్లు ఉన్నారు. అలానే.. రెగ్యులర్ కామెంటేటర్లు కటే మార్టిన్, ఇయాన్ బిషప్, నాటాష ఫర్రంట్, రస్సెల్ అర్నాల్డ్.. నటాలీ జెర్మనోస్, అలాన్ విల్కిన్స్, కాస్ నాయుడు, రౌనక్ కపూర్, జతిన్ సప్రూలు సైతం తమ కామెంటరీతో ఫ్యాన్స్‌ను అలరించనున్నారు.

## టీ20ల్లో చరిత్ర సృష్టించిన నేపాల్.. వెస్టిండీస్‌పై ఘన విజయం



**షార్జా**

నేపాల్ క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. షార్జా వేదికగా జరిగిన టీ20 మ్యాచ్‌లో వెస్టిండీస్‌ను 19 పరుగుల తేడాతో మట్టికరిపించింది. దీంతో ఐసీసీలో టెస్టు హోదా కలిగిన ఓ జట్టుపై తొలిసారిగా విజయం సాధించింది రికార్డుల్లోకెక్కింది. 3 మ్యాచుల టీ20 సిరీస్‌లో భాగంగా శనివారం ఇరు జట్టు తొలి మ్యాచ్‌లో తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన నేపాల్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 148 రన్స్ చేసింది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు అష్టకష్టాలు పడిన విండీస్ జట్టు.. నేపాల్ బౌలర్లను ఎదుర్కోలేక 129 పరుగుల వద్ద చతికలబడింది. దీంతో 19 పరుగుల తేడాతో కరీబీయన్ జట్టుపై హిమాలయ దేశం విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో లీడ్‌లో నిలిచింది. నేపాల్ కెప్టెన్ రోహిత్ పౌడెల్ ఆల్‌రౌండ్‌తో షోతో అదరగొట్టాడు. 35 బాల్స్‌లో 38 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచిన పౌడెల్.. 3 ఓవర్లు వేసి ఒక వికెట్ పడగొట్టాడు. చేజింగ్‌లో నేపాల్‌కు వెస్టిండీస్ ఏ దశలో పోటీ నివ్వలేకపోయింది. రెండో ఓవర్‌లోనే 5 రన్స్ వద్ద ఓపెనర్ కైల్ మేయర్స్ వికెట్ కోల్పోయిన విండీస్ జట్టు మళ్లీ కోలుకోలేకపోయింది. క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయి ప్రత్యర్థికి మ్యాచ్‌ను సమర్పించుకుంది. కాగా, ఈ విజయాన్ని ఇటీవల జెన్-జెడ్ ఆందోళనల్లో మరణించిన వారికి అంకితమిస్తున్నట్లు నేపాల్ కెప్టెన్ పౌడేల్ ప్రకటించాడు.